ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కాకినాడ
జిల్లా వార్తలు
ఆదివారం 13 ఏప్రిల్ 2025 | 7



ఇంటర్‌లో 78 శాతం ఉత్తీర్ణత

- ప్రథమ సంవత్సర పరీక్షల్లో 63 శాతం ఉత్తీర్ణత
- బాలికలదే పైచేయి
- మే నెలలో సప్లిమెంటరీ
- ఫీజు చెల్లింపు గడువు ఈనెల 15-22 వరకు


కాకినాడ రూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది మార్చి 1 నుంచి 20 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఇంటర్మీడియట్ -2025 ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను శనివారం విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా అధికారికంగా విడుదల చేశారు. ఫలితాలను resultsbie.ap.gov.in, మన-మిత్ర 9552300009 వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని పంపించి కూడా విద్యార్థులు పొందారు. కాకినాడ జిల్లాలో జనరల్ విభాగంలో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలకు 20,398 మంది విద్యార్థులు హాజరుకాగా 12,920 మంది ఉత్తీర్ణులుకాగా 63 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఒకేషనల్ విభాగంలో 1,463 మంది హాజరు కాగా 828 మంది ఉత్తీర్ణులుకాగా 57 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు డీఐఈవో ఏసుబాబు తెలిపారు. అదేవిధంగా జనరల్ విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 17,326 మంది విద్యార్థులు హాజరుకాగా 13,582 మంది ఉత్తీర్ణులు కాగా 78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఒకేషనల్ విభాగంలో 1376 మంది హాజరు కాగా 941 మంది ఉత్తీర్ణులు కాగా 68 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన నూతన విద్యావిధానాల వల్ల గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో మెరుగైన ఫలితాలొచ్చాయి. గత విద్యా సంవత్సరంలో జిల్లాలో 71 శాతం విద్యార్థులు ఇంటర్లో ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 78 శాతం ఉత్తీర్ణత పొందారు. రాష్ట్రస్థాయిలో కాకినాడ జిల్లా ప్రథమ సంవత్సర ఫలితాల్లో 15వ స్థానంలోనూ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 20వ స్థానంలోనూ నిలిచింది. గత ఏడాది ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 18వ స్థానంలో ఉంది. అంతే కాకుండా ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది. ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కోసం ఈనెల 13 నుంచి 22 వరకూ ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించవచ్చన్నారు. అదేవిధంగా పరీక్ష ఫీజును ఈనెల 15 నుంచి 22 వరకూ ఆన్‌లైన్‌లో చెల్లించాలని తెలిపారు. ఇక ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సంబందించిన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను మే 12 నుంచి 20 వరకూ నిర్వహించనున్నట్టు డీఐఈవో తెలిపారు.

ఎంపీసీలో సాయిజ్యోతికి జిల్లా ఫస్ట్



జ్యోతుల సాయిజ్యోతి

గొల్లప్రోలు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలల్లో గొల్లప్రోలు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని జ్యోతుల సాయిజ్యోతి ఎంపీసీలో వేయికి 983 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇదే కళాశాలకు చెందిన ఆకుల అమృత వర్షిణి బైపీసీలో 966 మార్కులు సాధించగా, సీఈసీలో వడ్లమూరి జయలక్ష్మి 936 మార్కులు సాధించారు. సెకండియర్‌లో 86 మంది విద్యార్థులకు గానూ 57మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 66శాతం సాధించి నియోజకవర్గ స్థాయిలో ప్రథమస్థానం, జిల్లా స్థాయిలో మూడవ స్థాయిలో నిలిచింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నీతిపూడి గోవిందు అభినందించారు.



బుద్ధ విహార్ వ్యవస్థాపకుడు జగదీశ్వరరావు



వేమగిరి కొండపై నిర్మించిన బుద్ధ విహార్‌లో ఆవిష్కరణకు సిద్ధమైన మహోదయ మైత్రేయ బుద్ధ విగ్రహం

జ్ఞానము.. ఆహ్లాదము!

వేమగిరి కొండపై బౌద్ధ క్షేత్రం

నేడు 84 అడుగుల మహోదయ మైత్రేయ బుద్ధ విగ్రహావిష్కరణ 8

అన్న'వరమే'



- అన్నవరం దేవస్థానంలో సాకర్యాలకు పెద్దపీట
- ప్రభుత్వం మారడంతో కొండపై భారీగా అభివృద్ధి పనులు
- పూర్తయిన ప్రసాద్‌స్కీం టెండర్లు.. ఏడాదిన్నరలోగా పనుల పూర్తి
- మొత్తం రూ.21 కోట్లతో భక్తులకు వసతి సదుపాయాలు
- ఎకరంన్నర స్థలంలో రూ.10.34 కోట్లతో అన్నప్రసాద భవనం
- ఒకేసారి మూడు వేల మంది భక్తులకు అన్నప్రసాదం
- రూ.11 కోట్లతో క్యూ కాంప్లెక్స్, మురుగునీటి శుద్ధిప్లాంటు
- రూ.8.32 కోట్లతో కాటేజీ.. రూ.80 లక్షలతో రెండో మెట్ల మార్గం
- అయిదేళ్లలో ఆలయ అభివృద్ధిని గాలికి వదిలేసిన వైసీపీ సర్కారు
- ప్రభుత్వం మారాక భక్తుల నుంచి నిరంతర ఐవీఆర్‌ఎస్ సర్వే
- సదుపాయాలపై ర్యాంకులతో అధికారులకు ముచ్చెమటలు

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన అన్నవరం సత్యదేవుడి ఆలయానికి భారీగా దశ తిరగబోతోంది. మునుపెన్నడూ లేనివిధంగా ఒకేసారి రూ.21 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి పనులు పట్టాలెక్కబోతున్నాయి. గత వైసీపీ పాలనలో ఆలయ నిధులను అభివృద్ధి ముసుగులో వృథా చేసి, తలాకొంత మెక్కేయగా, ఇప్పుడు ప్రభుత్వం మారాక భక్తులకు సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఏళ్ల తరబడి పాతుకుపోయిన సమస్యలకు పరి ష్కారం లభించబోతోంది. ఏటా లక్షల్లో తరలి వచ్చే భక్తులకు ఇకపై ఏ లోటు లేకుండా మౌలిక సదుపాయాలను భారీగా కల్పించడానికి రంగం సిద్ధమవుతోంది. ఎప్పుడో ప్రసాద్ స్కీం కింద ఆలయానికి నిధులు విడుదలైనా గత ప్రభుత్వం పట్టించుకోక వాటికి గ్రహణం పట్టింది. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో ఆలయానికి మహర్దశ పట్టబోతోంది. నిలిచిపోయిన నిధులను రప్పించడంతోపాటు పనులకు టెండర్లు కూడా పూర్తయ్యాయి. దీంతో త్వరలో ఇవి మొదలు కానున్నాయి. దేవస్థానం సైతం రూ.8.32 కోట్ల సొంత నిధులతో కాటేజీ నిర్మించాలని నిర్ణయించింది. ఇదికాక మరో రూ.80 లక్షలతో కొండపైకి రెండో మెట్ల మార్గం కొత్తగా నిర్మించబోతోంది. గత ప్రభుత్వం ఆలయాన్ని గాలికి వదిలేయగా, ఇప్పుడు ప్రభుత్వం మారాక సీఎం చంద్రబాబు ఆదేశాలతో కొండపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోంది.

ఎన్ని సదుపాయాలో...

రూ.21 కోట్లతో ఖరారైన టెండర్లకు సంబంధించి ప్రధానంగా కొండపై అత్యవసరమైన అన్నప్రసాదం భవనాల సామర్థ్యాన్ని రూ.10.34 కోట్లతో పెంచబోతున్నారు. ఒకేసారి మూడువేల మంది కూర్చునేలా అన్నప్రసాదం భవనాలు నిర్మించనున్నారు. సత్రం గదులకు సమీపంలో ప్రస్తుత అన్నప్రసాద భవనానికి అతిసమీపంలో ఈ కొత్త భవనాల సముదాయాన్ని ఎకరంన్నర స్థలంలో నిర్మించబోతున్నారు. వచ్చే నెల నుంచి ఈ పనులు మొదలుపెట్టి ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. అలాగే అన్నప్రసాద భవనాలను ఆనుకుని క్యూ కాంప్లెక్స్, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.9.91 కోట్లు ఖర్చు చేయబోతున్నారు. ఇవి అందుబాటులోకి వస్తే భక్తులు ఎంతమంది వచ్చినా సజావుగా అన్నప్రసాద వితరణ జరగనుంది. అలాగే కొండపైకి వచ్చే వేలాది భక్తులకు తాగునీటి వసతి, టాయిలెట్ బ్లాకులను రూ.61.78 లక్షలతో నిర్మించబోతున్నారు. మొబైల్ టాయిలెట్లను కూడా తీసుకువచ్చి కొండపై మరింత స్వచ్ఛ వాతావరణాన్ని పెంపొందించాలని భావిస్తున్నారు. కొండపైన భక్తులకు అందుబాటులోకి రూ.97.98 లక్షలతో రెండు ఎలక్ట్రికల్ బస్సులు రాబోతున్నాయి. ఇదికాక రూ.1.08 కోట్లతో కొండపై మురుగునీటిశుద్ధి నిర్వహణ చేపట్టనున్నారు. ప్రసాద్ స్కీం పనులతో సంబంధం లేకుండా ఆలయ నిధులతో పలు పనులు ప్రారంభించబోతున్నారు. అందులో రూ.8.32 కోట్లతో 125 గదులు నిర్మించేందుకు టెండర్లు పిలవగా దేవదాయ కమిషనర్ ఆమోదం తెలిపారు. రూ.80లక్షలతో కొండదిగువ నుంచి కొండపైకి రెండో కొత్త మెట్ల మార్గం పనులు ప్రారంభించారు. అలాగే రూ.2 కోట్లతో పశ్చిమరాజగోపురం వద్ద ఓ ఫార్మా సంస్థ షెడ్ల నిర్మాణానికి ముందుకొచ్చింది.



అప్పుడంతా గాలికి.. ఇప్పుడు ఐవీఆర్‌ఎస్..

గత వైసీపీ సర్కారు అన్నవరం దేవస్థానాన్ని గాలికి వదిలేసింది. ఏ చిన్న అభివృద్ధి పని చేయకుండా అయిదేళ్ల ఆలయాన్ని పట్టించుకోవడం మానేసింది. ఆలయ ఖజానాపై కన్నేసి కొండకింద అక్కర్లేని నమూనా ఆలయం పేరుతో కోట్లకు కోట్లు వృథా చేసేసింది. పనుల ముసుగులో కొందరు నేతలు భారీగా కాసులు నొక్కేశారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత ప్రభుత్వం అన్నవరం దేవస్థానంపై ప్రత్యేక దృష్టిసారించింది. భక్తులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా వసతులపై నిరంతరం పర్యవేక్షణ జరుపుతోంది. భక్తులకు ఫోన్లు చేసి ఐవీఆర్‌ఎస్ విధానంలో అభిప్రాయ సేకరణ జరుపుతోంది. భక్తులు తమ ఫోన్ నుంచి క్యూఆర్‌కోడ్ స్కాన్ చేస్తే ఆ నంబరుకు ఐవీఆర్‌ఎస్ కాల్స్ వెళ్తాయి. అప్పుడు వారు తమ అభిప్రాయాలను తెలిపిన దాన్ని బట్టి ఆలయానికి ప్రభుత్వం ర్యాంకింగ్ ప్రకటిస్తుంది. కొన్ని నెలల కిందట తొలి విడతలో ప్రకటించిన ర్యాంకులో దేవస్థానానికి చివరి ర్యాంక్ వచ్చింది. దీంతో సీఎంవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. దీంతో కలెక్టర్ నెలకొకసారి పర్యటించి పరిస్థితులు మెరుగుపరచడంతో ఆ తర్వాత సర్వేలో ఆలయానికి రెండో ర్యాంకు లభించింది. దీంతో ఆలయ అధికారులు నిత్యం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తూ భక్తులకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నారు. సత్రం గదుల పరిశుభ్రత నిర్వహణ బాధ్యతలకు సంబంధించి ఒక్కో కాటేజీ ఒక్కో ఏఈవోకు అప్పగించారు. వీరు ప్రతిరోజు సత్రంగదులు తనిఖీచేసి రిపోర్టును అందజేస్తున్నారు. సీఆర్వో విభాగంలో పూర్తి ప్రక్షాళన చేపట్టారు. త్వరగా దర్శనానికి క్యూలైన్ వ్యవస్థలోనూ మార్పులు చేపట్టారు.

ఎక్కడికక్కడ లోపాలు సరిదిద్దుతూ..

అన్నవరం సత్యదేవుడి దర్శనానికి ఏటా తెలుగురాష్ట్రాలతో పాటు ఒడిషా, పశ్చిమబెంగాల్ నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ఏడాదికి ఇక్కడకు వచ్చే భక్తులు కోటి మందిపైనే ఉంటారు. తీరా భక్తుల రద్దీకి తగ్గట్టుగా కొండపై పెద్దగా సదుపాయాలు లేవు. దీంతో భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా అన్నప్రసాదానికి తాకిడి అధికంగా ఉంటోంది. ప్రస్తుతమున్న అన్న ప్రసాద భవనాలు ఒకేసారి 400 మంది మాత్రమే సరిపోతున్నాయి. దీంతో చాలా నిరీక్షణ ఉంటోంది. రద్దీ సమయాల్లో అయితే గంటల తరబడి వేచి ఉండలేక కొందరు కొండ కిందకు వెళ్లిపోతుంటే, కొందరు ధరాభారమైనా హోటళ్లలో తింటున్నారు. మరోవైపు ఇటీవల ఆలయంలో భక్తులకు అందుతున్న సదుపాయాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో ఈ లోపాలు అధికంగా వ్యక్తమయ్యాయి. ఫలితంగా ఆలయ పనితీరుకు సంబంధించి ర్యాంకు అట్టడుగుకుపోయింది. దీంతో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ కలెక్టర్ ఆకస్మికంగా కొండపై పర్యటించి అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు బఫే విధానం అమలుచేయించారు. వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొండపై కొందరికే అన్నప్రసాదం అందేది. రద్దీ సమయంలో రోజుకు 2,500 మందికి కూడా భోజనం వడ్డించలేదు. కానీ ప్రభుత్వం మారడంతో అందరికీ అన్నప్రసాదం ఇవ్వాలని కంకణం కట్టుకుంది. ఈ మేరకు ప్రసాద్ స్కీం కింద నిధులతో ఈ సదుపాయాలను భారీగా కల్పించాలని నిర్ణయించింది. వాస్తవానికి అన్నవరం దేవస్థానం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ (పిలిగ్రిమేజ్ రెజువెనేషన్ అండ్ స్పిరిట్యుయల్ అగు మెంటేషన్ డ్రైవ్) స్కీం కింద 2021లో ఎంపికైంది. దీంతో వచ్చే నిధులతో కొండపై మౌలిక సదు పాయాల కల్పన చేపడుతున్నట్టు అప్పట్లో వైసీపీ సర్కారు ఊదరగొట్టింది. స్కీం కింద ఆలయానికి రూ.48 కోట్లు వస్తాయని ప్రకటించింది. కానీ చిల్లిగవ్వ రాలేదు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత కేంద్రంతో సంప్రదింపులు చేయడంతో రూ.21 కోట్లు విడుదలకాగా, ఇటీవల టెండర్లు పూర్తవగా, పనులు ప్రా రంభం కానున్నాయి. త్వరలో రెండో విడత కింద మరో రూ.20 కోట్లు రానున్నాయి.



15 నిమిషాల్లో గమ్యం..

మీడియాతో మాట్లాడుతున్న ఐజీ, ఎస్పీ తదితరులు

అంతలోనే మృత్యువు!

- ప్రవీణ్ మృతికి కారణం రోడ్డు ప్రమాదమే
- పోలీసుల దర్యాప్తులో వెల్లడి

(రాజమహేంద్రవరం -ఆంధ్రజ్యోతి)

చుర్రున ఎండ.. సుమారు 500 కిలోమీటర్ల ప్రయాణం.. మద్యం.. అజాగ్రత్త.. వేగం వెరసి పాస్టర్ ప్రవీణ్ ప్రాణాలను తీశాయని పోలీసుల దర్యాప్తులో తేలింది. గత నెల 24న హైదరాబాద్‌లోని ఫస్ట్ రేట్ ఇన్ఫోటెక్ ప్రైవేటు లిమిటెడ్ ఎండీ, క్రైస్తవ బోధకుడు, మోటివేషనల్ స్పీకర్ పాస్టర్ పగడాల ప్రవీణ్ హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం బయలుదేరి 12 గంటలు ప్రయాణించి ఇంకో 15 నిమిషాల్లో గమ్యం చేరుతారనగా మృత్యువాత పడ్డారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆధారాలను విశ్లేషణ చేసి రోడ్డు ప్రమాదమని తేల్చారు. దానికి మద్యం, వేగం, అజాగ్రత్త కారణమని చెప్పారు. ప్రవీణ్ ప్రయాణంలో మూడు సార్లు ప్రమాదాలు జరిగాయి. ప్రవీణ్ మార్గ మధ్యలో నాలుగుసార్లు ఆగి మొత్తం రూ.2,842 విలువ చేసే మద్యం (బడ్వయిజర్ మాగ్నం బీర్లు, రాయల్ చాలెంజ్ విస్కీ, బకార్డి జిన్) కొనుగోలు చేశారు.

● దర్యాప్తు సాగిందిలా..

కేసు తీవ్రత దృష్ట్యా డీఎస్పీ జి.దేవకుమార్ ఇంచార్జిగా, డీఎస్పీ వై.శ్రీకాంత్ పరిశోధనాధికారిగా ఐదు దర్యాప్తు బృందాలను ఏర్పాటుచేశారు. విజయవాడ నుంచి ప్రమాదం జరిగిన ప్రదేశం వరకూ ఒక బృందం, విజయవాడ నుంచి హైదరాబాద్ వరకూ ఒకటి, హైదరాబాద్ నగరంలో నివాస స్థలం వరకూ మరొకటి, విజయవాడ నగరంలో సీసీ కెమెరాలు పరిశీలన ఒక బృందం, సాంకేతిక విశ్లేషణకు.. ఇలా ఐదు బృందాలకు పని అప్పగించారు. జిల్లా ఫింగర్ ప్రింట్స్ యూనిట్, జిల్లా రవాణా అధికారి, ఇద్దరు ఎంవీఐ, ఇద్దరు ఏఎంవీఐ బృందం, మంగళగిరి నుంచి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ అసిస్టెంట్ డైరెక్టర్‌తో కూడిన బృందం ఘటనా స్థలాన్ని, బైక్‌ని క్షుణ్ణంగా పరిశీలించింది. హెల్మెట్, కళ్లజోడు, ఎన్ 95 మాస్కు, రక్తపు మరకలు ఉన్న వస్తువుల నమూనాలను ఆర్ఎఫ్ఎస్ఎల్‌కి పంపించారు.

● ప్రమాదం జరిగింది ఇలా..

ఐజీ అశోక్ కుమార్.. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్‌తో కలిసి ఈ కేసు దర్యాప్తు వివరాలను శనివారం వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం చేరుకునే క్రమంలో మద్యం మత్తు ప్రభావం ఆయనపై ఉండడంతో సుమారు గంటకు 70 కిలోమీటర్ల స్పీడుతో కేవలం సిగ్నల్ లైటు వెలుతురులో డ్రైవ్ చేస్తూ కొంతమూరు నయారా పెట్రోల్ బంకు సమీపంలో అదుపుతప్పి రోడ్డు దిగారు. రోడ్డు బెర్మ్‌పై కంకర పరిచి ఉంది. దానిపై జారి 7 అడుగుల లోతులో ఉన్న ఒక రెయిన్ వాటర్ డ్రెయిన్‌లోని గోతిలో పడిపోయారు. ఆయనపై బుల్లెట్ పడింది. ఆయన శరీరంలోని కాలేయం, కిడ్నీ తదితర భాగాల్లో ఇథైల్ ఆల్కహాల్(మద్యం) గుర్తించామని ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో ఉంది. ఆయన ప్రమాదం జరిగిన చోటే ప్రాణాలు విడిచారని పోస్టుమార్టం చేసిన వైద్యుల బృందం రిపోర్టు చెబుతోంది.



వైద్యుల బృందం శవ పరీక్ష చేసింది. కొవ్వూరు టోల్‌గేట్ దాటిన తర్వాత అంటే ప్రమాదం జరగడానికి కొద్దినిమిషాల ముందు.. ప్రవీణ్ వాహనంతోపాటు ప్రయాణించిన వాహనాలను పరిశీలించారు. రాపిడి మరకలు ఏమీ లేవని నిర్ధారించుకున్నారు. మార్గమధ్యలో ఆయన 6 చోట్ల యూపీఐ పేమెంట్లు చేశారు. అవి ఆయన ఎక్కౌంటుతో సరిపోయాయి. గతనెల మార్చి 12, 13 తేదీల్లో రాజమండ్రిలో సుధా వైన్స్‌లో ప్రవీణ్ మద్యం కొనుగోలు చేసిన ఫుటేజీలనూ సేకరించారు. మొత్తం 14 రోజుల దర్యాప్తులో 100 మందిని విచారించారు. మార్గమధ్యలో ఆరుగురితో ఫోనులో మాట్లాడారు. అవి మామూలు మాటలే. ఒకసారి భార్యతో మాట్లాడారు. విజయవాడ దాటుతున్నానని ముక్తసరిగా చెప్పి ఫోన్ పెట్టేశారు.

పంచాయతీరాజ్ శాఖలో సంస్కరణలు

- కీలక మార్పులు చేపట్టి, ప్రభుత్వం ఉత్తర్వులు
- ఉద్యోగులందరికీ ప్రమోషన్లకు రూట్ క్లియర్
- ఎన్నో ఏళ్ల కల నెరవేరడంతో ఉద్యోగుల హర్షం
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 62 మంది ఈవోపీఆర్డీలకు పదోన్నతి

కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్ శాఖలో అనేక సంస్కరణలు చేపట్టింది. ఈమేరకు పంచాయతీరాజ్‌శాఖలో కొన్ని కీలక మార్పులు చేసింది. పంచాయతీరాజ్ చట్టానికి కొన్ని ముఖ్యమైన సవరణలు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. పంచాయతీ విస్తరణాధికారుల హోదా (కేడర్)ను డిప్యూటీ ఎంపీడీవోగా మార్చారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఎన్నో ఏళ్లుగా పదోన్నతులు పొందని వేల మంది ఉద్యోగులు ప్రయోజనం పొందనున్నారు. ఇప్పటివరకు ఎంపీడీవోల భర్తీని ఏపీపీఎస్సీ ద్వారా చేపట్టగా.. ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ విధానం రద్దవుతుంది. ఇకపై డిప్యూటీ ఎంపీడీవోలనే పదోన్నతులపై ఎంపీడీవోలుగా నియమిస్తారు. ఇటీవల తాజా ప్రతిపాదనలను ఇటీవల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రభుత్వానికి పంపగా ఆ శాఖ సర్వీస్ నిబంధనల సవరణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈమేరకు పంచాయతీరాజ్ శాఖలో మార్పులు జరిగాయి. దీంతో ఎంపీడీవో, డీఎల్‌పీవోలను ఒక కేడర్‌లోకి రానున్నారు. వీరు డివిజనల్ అభివృద్ధి అధికారులుగా పదోన్నతులు పొందనున్నారు. అయితే శిక్షణ తర్వాతే పదోన్నతులు లభిస్తాయని సవరణలో సూచించారు. ఈ సవరణ అనుసరించి జడ్పీ సీఈవో పోస్టులను ఐఏఎస్ అధికారులతో భర్తీ చేయనున్నారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా కూడా నియామకాలు జరగనున్నాయి. అలాగే మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్(ఎంపీడీవో), డివిజనల్ పంచాయతీ అధికారులు (డీఎల్‌పీవో) ఇకపై ఒకే కేడర్‌కు చెందిన వారుగా ఉండనున్నారు. వీరికి పదోన్నతి లభిస్తే డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లుగా మారుతారు. ప్రస్తుతం అసిస్టెంట్ డైరెక్టర్ కేడర్‌లో ఉన్న జిల్లా పంచాయతీ అధికారులు (డీపీవో) డిప్యూటీ డైరెక్టర్‌గా ప్రమోషన్ దక్కుతుంది. డీడీవోలు, డిప్యూటీ సీఈవోలు, డీపీవోలను ఇకపై ఒకే కేడర్‌గా పరిగణించనున్నారు. వీరు ప్రమోషన్‌పై జడ్పీ సీఈవోలుగా వెళ్లనున్నారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా డీడీవో, డీపీవో డిప్యూటీ సీఈవోలలో మూడో వంతు మందిని తీసుకోనున్నారు. జడ్పీ సీఈవో పోస్టుల్లో 50శాతం ఐఏఎస్ అధికారులతో భర్తీ చేయనున్నారు. ఐఏఎస్ అధికారులు అందుబాటులో లేకపోతే పంచాయతీరాజ్ శాఖలోని ఫీడర్ కేటగిరీ నుంచి భర్తీ చేస్తారు. అవసరమైతే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై నియమించుకునే అవకాశం కూడా కల్పించారు. అంతేకాకుండా బదిలీ సమయంలో ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడం తప్పనిసరి. డీఎల్‌డీలను గ్రూప్1లో మూడో వంతు పోస్టులకు డైరెక్ట్ నియామకం ద్వారా ఎంపిక చేస్తారు. డీపీవో పోస్టులకు ఇకపై నేరుగా నియామకాలు ఉండవు. ప్రస్తుతం ఉన్న డీఎల్‌పీవోలకు, డీపీఓలకు ఒక నిర్దిష్ట నిష్పత్తిలో పదోన్నతులు కల్పిస్తారు. కొత్త సంస్కరణల్లో భాగంగా ఎంపీడీవోలకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా కాకుండా పదోన్నతుల ద్వారా భర్తీ చేయనున్నారు. ఈవోపీఆర్డీలు, సూపరిండెంట్లు, పంచాయతీ కార్యదర్శులు చాలామంది ఉండడంతో వారికి పదోన్నతులు పొందే అవకాశం లభించింది. ఈవోపీఆర్ అండ్ ఆర్డీ కేడర్‌ను డిప్యూటీ ఎంపీడీవోలుగా పరిగణించనున్నారు. ఎంపీడీవో, డీడీవో, డీపీవో, సీఈవో వంటి పోస్టులకు శిక్షణ తప్పనిసరి చేశారు. శిక్షణ పొందిన వారికే పదోన్నతులు దక్కుతాయనే నిబంధన పెట్టారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన అధికారులు పదోన్నతి పొందిన తర్వాత కంప్యూటర్ పరిజ్ఞానం కోసం ఈ శిక్షణ ఇవ్వనున్నారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన డీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు ఏడాదిపాటు పంచాయతీరాజ్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొందాల్సి ఉంది. ఈ మార్పులన్నీ పంచాయతీరాజ్ శాఖలో సమర్థతను పెంచడానికి తీసుకున్న చర్యలేనని అధికారులు చెపుతున్నారు. 62 మంది ఈవోపీఆర్డీలు ఇకపై డిప్యూటీ ఎంపీడీవోలుగా పరిగణిస్తారు. మొదట ఉద్యోగుల క్యాడర్ విషయంలో తారతమ్యాలు లేకుండా చేయాలని నిర్ణయించారు. ఈవోపీఆర్డీ క్యాడర్‌ను డిప్యూటీ ఎంపీడీవోలుగా పరిగణిస్తారు. ప్రస్తుతం ఉమ్మడి తూర్పుగోదావరి పరిధిలో కాకినాడ జిల్లాలో 20మంది, అంబేద్కర్ కోనసీమలో 22 మంది, తూర్పుగోదావరిలో 9 మంది, అల్లూరి జిల్లాలో 11 మంది ఈవోపీఆర్డీలుగా ఉన్న 62మంది క్యాడర్ డిప్యూటీ ఎంపీడీవో క్యాడర్‌గా మారనుంది.

రేపు అంబేద్కర్ జయంతి వేడుకలు

కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఈనెల 14వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఈ మేరకు ఒకప్రకటన విడుదల చేశారు. 14వ తేదీన ఉదయం 10 గంటలకు కాకినాడ ఇంద్రపాలెం లాకుల కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, యూనియన్ల ప్రతినిధుల పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ రద్దు

కలెక్టరేట్ (కాకినాడ), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించుకోవాలని కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

త్రివిధ దళాలు.. అదిరే విన్యాసాలు

కాకినాడ సముద్రతీరంలో ఆరో రోజు 'టైగర్ ట్రయింఫ్-2025' 9

పొట్ట కూటి కోసం వెళ్లి విగతజీవులై..

- విద్యుత్ షాక్‌తో ముగ్గురి మృతి
- మరో ముగ్గురికి గాయాలు
- కాపవరం రైస్ మిల్లు వద్ద ఘటన

9

అగ్గి రేగితే... బుగ్గే



- మండుతున్న ఎండలు
- అగ్ని ప్రమాదాలు జరిగేందుకు అవకాశం
- ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పనిసరి

వేసవి వచ్చేసింది. ఎండలు మండిపోతున్నాయి. అగ్ని ప్రమాదాలకు ఇదే అదను. మానవ తప్పిదం వల్లో లేక ప్రకృతి వైపరీత్యం వల్లో ఈ సమయంలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే సర్వం క్షణాల్లో బుగ్గిపాలవుతుంది. ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం సంభవించేందుకు ఎక్కువ అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

(కాకినాడ క్రైం-ఆంధ్రజ్యోతి)

వేసవిలో ఎక్కడో ఒకచోట అగ్ని ప్రమాదాలు సంభవిస్తూనే ఉంటాయి. కొంతమంది ఆకతాయిలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చుట్ట, సిగరెట్లను ఆర్పకుండా ఎండు గడ్డిపైన వేయడమో లేక చెత్తకుప్పలపైన వేయడమో చేస్తుండడంతో భారీ అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇవే కాకుండా షార్ట్ సర్క్యూట్ సంభవించి కూడా ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి.



గ్రామాల్లో రైతులు భద్రపర్చుకునే ధాన్యం రాశులు, గడ్డివాములు వేసవి కాలంలో తరుచూ అగ్ని ప్రమాదాలకు గురవుతాయి. ఈ గడ్డివాములను దూరం ఎక్కువ పెడితే ఎక్కువ ఆస్తి నష్టం సంభవించకుండా ఉంటుంది. రైతులు ఎక్కడైనా వ్యర్థాలను తగులపెట్టేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరం. ముఖ్యంగా పెట్రోల్ బంకుల వద్ద సెల్‌ఫోన్ మాట్లాడడం చాలా ప్రమాదకరం. పెట్రోల్ బంకుల యాజమాన్యం ఒకవేళ ప్రమాదం జరిగితే మంటలను అదుపు చేసేందుకు డీసీపీ వంటి సిలెండర్లను అందుబాటులో ఉంచుకోవాలి.

ఎండా కాలంలో ఎక్కువ కరెంట్ వాడడం వల్ల షార్ట్ సర్క్యూట్ సంభవించే అవకాశాలున్నాయి. ముఖ్యంగా పాత విద్యుత్ వైర్లు, కాలం చెల్లిన స్విచ్‌లు, స్విచ్ బోర్డులను మార్చి కొత్త వాటిని వినియోగంలోకి తీసుకొస్తే షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉండదు.



ఇళ్లల్లో రాత్రివేళ వంట పూర్తయిన తర్వాత గ్యాస్ స్టౌ రెగ్యులేటర్‌ను కట్టడం తప్పనిసరి. సిలిండర్‌కు ఐఎస్‌ఐ ముద్ర కలిగిన ట్యూబ్ మాత్రమే వాడాలి. సిలిండర్ నుంచి గ్యాస్ లీకయితే దళసరి దుప్పటి లేదా గోనెసంచి సహాయంతో రెగ్యులేటర్ వద్ద చుట్టి అగ్నిని నివారించవచ్చు.

ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ముందస్తు చర్యల్లో భాగంగా అగ్ని ప్రమాద నివారణ పరికరాలను అమర్చాలి.

భారీ, చిన్నతరహా పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి.

ముఖ్యంగా అపార్ట్‌మెంట్ల చుట్టూ అగ్నిమాపక శకటం తిరిగే విధంగా ఖాళీ వదలాలి.

పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన విషయాలపై ఎప్పటికప్పుడు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించాలి.



పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు విద్యార్థులను రక్షిస్తూ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

ముఖ్యంగా బాణసంచా తయారీ కేంద్రాల్లో అగ్నిమాపక శాఖాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి లైసెన్స్, తయారీ విధానం సక్రమంగా ఉన్నాయో లేవో పరిశీలిస్తూ ఉండాలి.

ఎటువంటి విపత్తులను ఎదుర్కొనేందుకైనా సంసిద్ధంగా ఉన్నాం



పోలుమహంతి వెంకటసాయి రాజేష్
కాకినాడ జిల్లా అగ్నిమాపక శాఖాధికారి

వేసవి కాలం మొదలైంది కాబట్టి ప్రకృతి వైపరీత్యాలతోపాటు మానవ తప్పిదాలతో కూడిన ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలున్నాయి. కాకినాడ తీర ప్రాంతం కాబట్టి తుపాను తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో కలిసి పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్ల వద్ద మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నాం. ఒకవేళ పెద్ద వైపరీత్యం సంభవిస్తే ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో కలిసి ఎదుర్కోవడానికి సన్నద్ధంగా ఉన్నాం. జిల్లావ్యాప్తంగా ఏడు అగ్నిమాపక కేంద్రాలు వుండగా 101 మంది సిబ్బంది ఉన్నారు. ఎనిమిది అగ్నిమాపక శకటాలున్నాయి. ప్రతి అగ్నిమాపక కేంద్రంలోనూ అత్యాధునిక అగ్ని ప్రమాద నివారణ పరికరాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అగ్నిమాపక శాఖకు మరిన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చనుంది. పెద్ద అగ్ని ప్రమాదాలు సంభవిస్తే భారీ పరిశ్రమలకు సంబంధించిన అగ్నిమాపక శకటాలు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా వున్నాయి.





వేమగిరి కొండపై బౌద్ధ క్షేత్రం.. ధ్యాన ముద్రలో తథాగతుని విగ్రహం

వేమగిరి కొండపై బౌద్ధ క్షేత్రం

నేడు 84 అడుగుల మహోదయ మైత్రేయ బుద్ధ విగ్రహావిష్కరణ

కడియం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పచ్చని పసిడి వర్ణాల ప్రాంతం కడియంలో రాజమహేంద్రవరానికి కూతవేటు దూరంలో వేమగిరి కొండపై పోలీసు విశ్రాంత ఉద్యోగి యార్లగడ్డ జగదీశ్వరరావు బౌద్ధ క్షేత్రాన్ని నిర్మించారు, ఇందులో బుద్ధుని 84 అడుగుల విగ్రహావిష్కరణ ఆదివారం జరగనుంది. ఉండ్రాజవరం బౌద్ధ కేంద్రం బౌద్ధ భిక్షువు అనలియో, కర్నాటక బైలుకుప్పం ప్రాంతంలోని బౌద్ధ కేంద్రానికి చెందిన భిక్షువులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు విశిష్ట అతిథులుగా హాజరుకానున్నారు.

ఉద్యోగం చేసిన కాలం నుంచే..

ఉద్యోగ జీతానికి తోడు మరికొంత రుణం చేసి జగదీశ్వరరావు వేమగిరిలో 1996లో కొంత స్థలాన్ని కొనుగోలు చేశారు. 1998లో మరో 73 సెంట్లు స్థలం కొని ఆనాటి నుంచి బౌద్ధ క్షేత్రానికి ఏర్పాట్లు చేయడం మొదలు పెట్టారు. 2013లో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. 2013లో బుద్ధుని విగ్రహ రూపకల్పనకు శిల్పులు పనులు ప్రారంభించగా 2019 వరకు సాగాయి. విగ్రహం భూమిలో 33 అడుగులు పునాది ఉంది. ఆపై బుద్ధుని కాళ్ల వరకు 18 అడుగులు, ఆపై 66 అడుగులు... వెరసి 84 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు. వేమగిరి బుద్ధ విహార్‌లో నేల తాడి, నేల ఉసిరి, గుంట కాడ ఆకు, పొన్నగంటి కూర, సర్పసతి ఆకు, రావి, వేప, సీతాఫలం, లక్ష్మణఫలం, రామతులసి, లక్ష్మణతులసి వంటి అనేక రకాల మొక్కలు పెంచుతున్నారు. మహనీయులు, దేశ నాయకుల విగ్రహాలు ఏర్పాటుచేసి వారి జయంతి, వర్ధంతి నిర్వహిస్తున్నారు. బుద్ధ విగ్రహం కింద చుట్టూరా ధర్మ హాలు ఏర్పాటు చేశారు. దీంట్లో బౌద్ధం, చరిత్ర, సాహిత్యం వంటి అనేక రచనలకు సంబంధించిన వందలాది పుస్తకాలను భద్రపరిచారు.

1955 అక్టోబరు 10న జన్మించిన జగదీశ్వరరావు పదో తరగతి పూర్తిచేసి 1975లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగం చేస్తూనే ప్రైవేటుగా ఆంధ్రా యూనివర్శిటీ నుంచి ఎంఏ (సోషియాలజీ), ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలో లా డిగ్రీ, మేనేజ్‌మెంట్ ఆఫ్ వలంటరీ ఆర్గనైజేషన్‌లో పీజీ డిప్లొమా చదివారు. 1991లో ఎస్‌ఐ పోటీ పరీక్షకు హాజరై ఉద్యోగం సాధించారు.

మహనీయుల చరిత్రలు చదివి బుద్ధిజం వైపు అడుగులు

మహోదయ యాజరా
బుద్ధవిహార్ వ్యవస్థాపకుడు



బుద్ధిజం గొప్పదని ఆనాడు మహనీయుడు గురజాడ అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, రాహుల్ సాంకృత్యాయన్, భారతదేశ చారిత్రక పితామహుడు డీడీ కోశాంబి వంటి మహనీయుల రచనలు చదివి నేను బుద్ధిజం వైపు అడుగులు వేశాను. హేతువాదం, నాస్తికత్వం, సైన్సు, తత్వశాస్త్రాల్లో పలు రచనలు చేశారు. ప్రవక్తలు, తత్వవేత్తలు, శాస్త్రవేత్తలు, సంఘ సంస్కర్తలు, విప్లవకారులు, త్యాగధనుల చరిత్రలు చదివాను.

బౌద్ధ క్షేత్రంలో 'చిత్రాలు'



బుద్ధ విగ్రహం కింది భాగంలో నిర్మించిన ధర్మ హాలు



బౌద్ధ వనంలో బుద్ధ భగవానుని విగ్రహం.. ఆకట్టుకునే తైలవర్ణ చిత్రపటం



ఎందరో మహానుభావులు.. అందరూ ఇక్కడే..



'శ్రీప్రకాష్' విద్యార్థుల ప్రభంజనం



ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ ప్రకాష్ విద్యార్థులు

తునిరూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శ్రీప్రకాష్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్ తెలిపారు. తమ కళాశాల నుంచి 15 మంది పైగా విద్యార్థులు 980కంటే ఎక్కువ మార్కులు సాధించారని తెలిపారు. ఎంపీసీలో ఆర్ ఎస్ఎస్ నగేష్(464/470), జి.అనూష (460/470), కె.యామినీ జ్యోతిక(460/470), జి.లాస్యశ్రీ (460/470), బైపీసీలో ఆర్.నాగసూర్య భవ్య(429/440), ద్వితీయ సంవత్స రంలో ఎంపీసీలో ఎ.హర్షిత 988/1000, ఎస్.మేఘన 986/1000, బైపీసీలో ఎం.సత్యఅక్షయ 986/1000, సీహెచ్ పూర్ణశివాని 984/1000 మార్కులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సీహెచ్ వి.కె నరసింహారావు, ప్రిన్సిపాల్ వీవీఎస్‌బీ.భానుమూర్తి, అకడమిక్ ఇన్‌చార్జి డి.శ్రీలక్ష్మి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో రామేశ్వరంలో 15 శాతం ఉత్తీర్ణత

- అంతర్వేదిపాలెంలో సున్నా శాతం

అంతర్వేది, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంత్వేదిపాలెం హైస్కూలు ప్లస్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ, ఎంపీసీ గ్రూపుల్లో ఆరుగురు విద్యార్థులు పరీక్షలు రాయగా సున్నా శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో డి.కిశోర్‌కుమార్ తెలిపారు. అలాగే రామేశ్వరం హైస్కూలు ప్లస్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో 11 మంది పరీక్షలు రాయగా ఒక విద్యార్థి ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీలో ఎనిమిది మంది పరీక్షలు రాయగా ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణులై 15 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో కిశోర్‌కుమార్ తెలిపారు.

57 మంది విద్యార్థుల్లో ఒక్కడే పాస్

రౌతులపూడి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్‌ఫలితాల్లో రౌతులపూడిలోని జడ్పీ హైస్కూల్లో ప్లస్(ఇంటర్) ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీలో 57 మంది హాజరు కాగా ఒక్కడు మాత్రమే ఉత్తీరుడయ్యాడు. కాగా సదరు పాఠశాలలో ఈ ఏడాదే ఇంటర్ తరగతులు ప్రారంభించారు.

16 మందికి ఒక్కరే..

బిక్కవోలు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో బిక్కవోలు జడ్పీ ప్లస్ పాఠశాలలో సీఈసీ గ్రూపు నుంచి ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 16 మంది హాజరు కాగా ఒక్కరే పాసయ్యారని హెచ్‌ఎం పి.వీరప్రభాకరరావు తెలిపారు. పాఠశాలలో ఈ ఏడాదే ఇంటర్ ప్రారంభించారన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'తిరుమల' ప్రభంజనం



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో తిరుమల అకడమిక్ డైరెక్టర్లు

రాజమహేంద్రవరంరూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో రాజమహేంద్రవరం తిరుమల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్టు విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470కు 467 మార్కులు ఐదుగురు విద్యార్థులు యు.విరోనిక, ఎం.హర్షిత, ఎస్.తేజ, జి.రాజనవీన్‌తేజ, ఎ.వీరవెంకట సాయిలిఖి సాధించారని, 466మార్కులు పైన 31మంది, 464 మంది పైన 369 మంది, 460 పైన 1086 మంది, 450 పైన 2,133 మంది సాధించి 99.20 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. బైపీసీ విభాగంలో 440కి 436 మార్కులు 11మంది విద్యార్థులు కె.సుప్రియ, ఎ.రామతేజస్విని, సీహెచ్ నేహాగ్రేస్, జి.మోహనరూప, జె.భవిత, కె.గాయత్రి, జి.సరయు, బి.యశశ్విని, షేక్‌సమీనా, ఆర్.వీరగంగ నాగేంద్ర, పి.ప్రణవసాయిగణేష్ సాధించారని, 435 పైన 32 మంది, 433 పైన 91 మంది, 430పైన 167 మంది, 400పైన 463 మంది మార్కులు సాధించి 99.47 ఉత్తీర్ణత సాధించారన్నారు.

సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకుగాను 991 మార్కులు ఏడుగురు విద్యార్థులు ఎం.ప్రియహాసిని, సీహెచ్ హరి సూర్య, బి.పవిత్ర, కె.మానస, ఎస్.లేఖన, ఎస్.సాయిలిఖిత, వి.దాత్రికావ్యశ్రీ సాధించారన్నారు. 23 మంది విద్యార్థులకు 990 మార్కులు, 331 మంది విద్యార్థులకు 985పైన, 791 మంది విద్యార్థులకు 980 పైన, 2,151 మంది విద్యార్థులకు 950మార్కులు పైన సాధించి 99.98 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను షేక్ ఫాతీము స్నీషాబేగం 991మార్కులు, బి.నాగవైష్ణవి, సీహెచ్ వీడీ రేణుక, ఎస్.వైష్ణవి, బిహర్షిత, ఎస్.మణి, జి.రితిక 990 మార్కులు సాధించారన్నారు. 108 మంది విద్యార్థులకు 980 పైన, 204మంది విద్యార్థులకు 970 పైన, 297 మంది విద్యార్థులకు 950 పైన మార్కులు సాధించి ఉత్తీర్ణత నూరు శాతం సాధించారన్నారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను తిరుమల రావు అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో 'ఆదిత్య' జయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న ఆదిత్య కార్యదర్శి ఎస్.కృష్ణ దీపక్‌రెడ్డి

కాకినాడ రూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి జయకేతనం ఎగురవేసినట్లు ఆదిత్య కార్యదర్శి ఎస్.కృష్ణ దీపక్‌రెడ్డి తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో వై.ప్రసన్నాంబిక, బి.లక్ష్మీ సంజన, కె.బాల వెంకటేశ్వరరావు టి.మాధవి 470 మార్కులకుగానూ 466, 16మంది విద్యార్థులు 465 మార్కులు పొందారన్నారు. బైపీసీలో టి.సాహితి, బి.అనిత 440 మార్కులకుగానూ 435, ఒకరు434, ఇద్దరు 433, 8మంది 432 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్.సవిత 1000మార్కులకు గానూ 992, షేక్ అసిన్, కె.యాస్మిన్‌షేక్ 991, నలుగురు 990, 7గురు 989, ముగ్గురు 988 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో టీవై.ప్రియ, సుహృది 1000మార్కులకుగానూ 989, ఒకరు 987, ఇద్దరు 986, ఒకరు 985, ఎంఈసీలో దుర్గా చంద్రిక 980, త్రిపుర నాగ 976, ఒకరు 974మార్కులు పొందినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆదిత్య విదాసంస్థల చైర్మన్ ఎస్.శేషారెడ్డి, కార్యదర్శి ఎస్.కృష్ణ దీపక్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎస్.సతీష్ రెడ్డి, సమన్వయకర్త లక్ష్మీకుమార్ అభినందించారు.

వైభవంగా స్వామివారి చక్రస్నానం

- పాల్గొన్న ఆర్డీవో శ్రీకర్, డీసీ చక్రధరరావు
- గోదావరి తీరం భక్తజన సంద్రం





అశేష భక్తజనం నడుమ స్వామివారి గ్రామోత్సవం, చక్రస్నానం నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్రేయపురం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్యకల్యాణ మహోత్సవాలలో భాగంగా ఆరోవ రోజు శనివారం స్వామివారికి మేల్కొలుపు, గోదావరి నదీ జల సంగ్రహణం, నిత్యార్చన, ప్రధాన హోమాలు, మహాపూర్ణాహుతి తదితర కార్యక్రమాలు వేదపండితులు ఘనంగా నిర్వహించారు. వేలాదిమంది భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. గౌతమి గోదావరి నదీ తీరాన చలువ పందిర్లను ఏర్పాటుచేసి సుదర్శనమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించారు.

గౌతమి నదీతీరాన స్వామివారి చక్రస్నాన మహోత్సవం వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో శ్రీకర్ దంపతులు, ఉపకమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు దంప తులు, కూటమి పార్టీ శ్రేణులు చక్రస్నానం నిర్వహించారు. అనంతరం సా యంత్రం ఖండవల్లి రాజేశ్వరవరప్రసాద్‌చార్యులు బ్రహ్మత్వంలో వేదపండితులు కల్యాణోత్సవ పూజలునిర్వహించారు. బలిహరణ, ధ్వజావరోహణం నిర్వహించి కార్యక్రమాలను ముగించారు. ఆదివారం శ్రీపుష్పోత్సవంతో శ్రీవారి కల్యాణోత్సవాలు ముగియనున్నాయి.

'షిర్డిసాయి' విజయబావుటా

రాజమహేంద్రవరంరూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షా ఫలితాల్లో షిర్డిసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు అ త్యుత్తమ ఫలితాలతో విజయ బావుటా ఎగురవేశారని శ్రీషిర్డిసాయి విద్యాసంస్థల డైరెక్టర్ టి.శ్రీవిద్య వెల్లడించారు. ఫస్టియర్ ఫలితాల్లో ఎంపీసీ 470 మార్కులకు 465 జి.మెహర్‌సత్యప్రసాద్, ఎం.అభినవ్‌వివేక్‌లు ప్రథమ స్థానంలో, 464మార్కులతో ఎన్‌వీపీ వర్షిత్, ఎం. తను శ్రావ్యశ్రీ, వై.బ్లెస్సీ ద్వితీయ, 463 మార్కులతో బి.సాయిప్రకాష్, కె.తేజస్విని, ఎస్. నిత్యశ్రీ, పి.భద్రసాహితీ, ఎన్.లలిత, ఆర్.హజీరా తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బైపీసీలో 440మార్కులకుగాను 428తో ఎస్.తేజశ్రీ ప్రథమ స్థానాన్ని, 416 మార్కులతో డి.దేవిసాయి ద్వితీయ స్థానాన్ని సాధించారు. మొత్తం 16మంది 460పైగా మార్కులు సాధించగా, 63మంది 450పైగా సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో వి.మణికంఠ 990 మార్కులతో ప్రథమస్థానాన్ని, ఎం. హాసిని, ఎస్.నందిని, వి.శివకేశవ, జి.సాయిముఖేష్ 987 మార్కులతో ద్వితీయస్థానాన్ని, జి.దివ్య 986మార్కులతో తృతీయస్థానాన్ని కైవసం చేసుకున్నారు.



విద్యార్థులలతో చైర్మన్ శ్రీధర్, అధ్యాపకులు

కవల పిల్లల బావిని సందర్శించిన మంత్రి

- బావి అభివృద్ధికి హామీ ఇచ్చిన మంత్రి దుర్గేష్

రంగంపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కవల పిల్లల బావిని మంత్రి దుర్గేష్ సందర్శించారు. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం పెద్ద దొడ్డిగుంట గ్రామంలో ఉన్న కవల పిల్లల బావి గురించి ఈనెల 6వ తేదీన ఆంధ్రజ్యోతి ఆదివారం పుస్తకంలో 'ఆ పల్లె ఇంట..కవలల పంట' అనే శీర్షికతో కవర్‌స్టోరీ ప్రచురితమైన విషయం తెలుసుకున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్థానిక నాయకులతో కలిసి శనివారం పెద్దదొడ్డిగుంటలో ఉన్న కవల పిల్లల బావిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో ఉన్న కవల పిల్లల బావి నీరు ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా సరఫరా అయ్యి మన గ్రామంతో పాటు జిల్లా, రాష్ట్రానికి మంచి గుర్తింపు వచ్చిందన్నారు. ఈ బావి అభివృద్ధికి తమ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ తరుపున కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంత్రివెంట కూటమి నాయకులు పాల్గొన్నారు.



కవల పిల్లల బావిని సందర్శిస్తున్న మంత్రి కందుల దుర్గేష్, తదితరులు

వేగం.. మిగిల్చింది చేదు జ్ఞాపకం!

- డివైడర్‌ను ఢీకొని పంటపొలాల్లోకి పల్టీలు కొట్టిన కారు
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి తీవ్రగాయాలు, ఏడుగురికి స్వల్పగాయాలు
- బాధితులంతా చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం బందార్లపల్లికి చెందినవారు
- యర్నగూడెం జాతీయ రహదారిపై ఘటన


గాయపడిన చందన


క్షతగాత్రులను అంబులెన్స్‌లో తీసుకెళ్తున్న స్థానికులు


ధ్వంసమైన కారు

దేవరపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఒకే కుటుంబానికి చెందిన 10 మందితో ప్రయాణిస్తున్న కారు తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలంలోని యర్నగూడెం జాతీయ రహదారిపై శనివారం ప్రమాదానికి గురైంది. డివైడర్‌ను ఢీకొనడంతో పంటపొలాల్లోకి దూసుకెళ్లి పల్టీలు కొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తూరు జిల్లా రామకుప్పం మండల బందార్లపల్లికి చెందిన ఓ కుటుంబం ఈ నెల 10న దైవదర్శనం కోసం కారులో బయల్దేరి విజయవాడలోని కనకదుర్గమ్మ, భద్రాచలంలోని రాములవారిని దర్శించుకున్నారు. ఈ క్రమంలో 11న తేదీ రాత్రి అన్నవరం చేరుకుని అక్కడే రాత్రి బసచేశారు. అనంతరం శనివారం ఉదయం సత్యనారాయణస్వామి దర్శనం చేసుకుని తిరిగి ప్రయాణిస్తుండగా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో యర్నగూడెం జాతీయ రహదారిపై కారు డివైడర్‌ను ఢీకొంది. దీంతో ఇందులో ప్రయాణిస్తున్న 10 మందిలో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా, గౌరక్కగారి చిన్నమ్మాయి, షబ్రెష్, పోతుల చందనాకు తీవ్రగాయాలు కావడంతో హైవే అంబులెన్స్‌లో గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వల్పగాయాలైన వారికి ప్రథమ చికిత్స చేశారు. అనంతరం తీవ్రగాయాలైన ముగ్గురిని రాజమండ్రిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ గౌరక్కగారి శ్రీకాంత్ కారును వేగంగా నడపటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు గుర్తించారు. ఇందులో గౌరక్క గారి చిన్నమ్మాయి, పోతుల లత, పోతుల సోమశేఖర్, పోతుల యశ్వంత్, పోతుల చందన, భార్గవి, షబ్రెష్, లతిక, శిరీషతోపాటు ముగ్గురు చిన్నారులున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

పొట్ట కూటి కోసం వెళ్లి విగతజీవులై...

- విద్యుత్ షాక్‌తో ముగ్గురి మృతి
- మరో ముగ్గురికి గాయాలు
- కాపవరం రైస్ మిల్లు వద్ద ప్రమాదం


మృతిచెందిన శ్రీరామ్, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ


ప్రమాదానికి కారణమైన ట్రాలీ


సంఘటనా స్థలంలో బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల, పోలీసు అధికారులు

కోరుకొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కాపవరం మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని రైస్ మిల్లు వద్ద శనివారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. కాపవరం గణపతి రైస్‌మిల్లులో శనివారం ఉదయం ధాన్యం లోడు చేసే కన్వర్ట్ బెల్ట్‌ను ట్రాలీపై తీసుకెళ్తుండగా సమీపంలో ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లకు ట్రాలీ చివరి భాగం తగిలి షాక్‌కు గురయ్యారు. ఆకుల శ్రీరామ్(30), జాజుల వెంకటేశ్వరరావు(55), బలసాల అన్నవరం సత్యనారాయణ(45) అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పొట్ట కూటి కోసం వెళ్లిన తమ వారు విగతజీవులుగా మారడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రమాద విషయం తెలియడంతో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి నార్త్ జోన్ పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5లక్షలు వంతున ప్రభుత్వం నుంచి సహాయం అందించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే మిల్లు యాజమాన్యం ఒక్కో కుటుంబానికి రూ.15లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని పెద్దల సమక్షంలో నిర్ణయించినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాగా కాపవరం విద్యుత్ ప్రమాదంపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని సీఐ సత్యకిషోర్ పేర్కొనారు.. మృతదేహాలకు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదే ప్రమాదంలో షాక్‌కు గురై స్వల్పంగా గాయపడిన శ్రీరంగం నాగు, ఆకుల ఏసురాజు, కోరుకొండ రాజులు క్షేమంగానే ఉన్నారు.

రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు..

విద్యుత్ ప్రమాదంలో మరణించిన ఆకుల శ్రీరామ్, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ కుటుంబాలు రెక్కాడితే కాని డొక్కాడని వ్యవసాయ రైతు కూలీలు. ప్రతిరోజు రైస్ మిల్లుకు వెళ్లి లారీ లోంచి ధాన్యం బస్తాలు దింపి మిల్లుకు వేయడం, మిల్లులో తయారైన బియ్యం లారీలో లోడ్ చేయడం చేస్తుంటారు. అలా కూలి డబ్బులతోనే వారి జీవనం గడుస్తుంది. శ్రీరామ్‌కు భార్య, ఇద్దరు ఆడపిల్లలు. పిల్లలు చిన్నవారు కావడం, కుటుంబంలో పెద్ద దిక్కు చనిపోవడంతో దిక్కులేని వారయ్యారు. వెంకటేశ్వరరావుకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు. ముగ్గురికీ వివాహాలయ్యాయి. వెంకటేశ్వరరావు మిల్లులో పనిచేసే డబ్బులతోనే కుటుంబ పోషణ జరిగేది. అన్నవరం సత్యనారాయణకు భార్య, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. ముగ్గురు మరణించడంతో నిరుపేద కుటుంబాలు రోడ్డున పడ్డాయి. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. సర్పంచ్ జాజుల రాము, ఎంపీటీసీ కాలచర్లనాగు, వైస్ ఎంపీపీ బొరుసు బద్రి మృతుల కుటుంబాలను పరామర్శించారు.

ఆర్థిక ఇబ్బందులతో

అక్క ఇంట్లో చెల్లి దొంగతనం

ముగ్గురిని అరెస్ట్ చేసిన నిడదవోలు పోలీసులు, రూ.12.55 లక్షల సొత్తు స్వాధీనం


పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారం, నగదు

నిడదవోలు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సొంత అక్క ఇంట్లో చెల్లే దొంగతనానికి పాల్పడగా నిడదవోలు పోలీసులు ఒక్కరోజులోనే పట్టుకున్నారు. నిడదవోలు సీఐ వీవీజీ.తిలక్ తెలిపిన వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణం ఎంవీనగర్ సమీపంలో నివాసముంటున్న బలిజ శశి లలితాదేవి ఈనెల 10న ఇంటికి తాళం వేసుకుని తన పనిచేస్తున్న పాఠశాలకు వెళ్లిపోయింది. అదే అదునుగా తీసుకున్న లలితాదేవి సొంత చెల్లెలు తాడేపల్లిగూడెనికి చెందిన పడాల లక్ష్మీ శైలజ ఆర్థిక ఇబ్బందుల కారణంగా అక్క ఇంట్లోనే దొంగతనం చేసేందుకు ప్లాన్ చేసింది. దొంగతనంలో సహకరించేందుకు సమీప బంధువు అయిన ఉండ్రాజవరం గ్రామానికి చెందిన బండి సత్యవేణిని సహాయం కోరింది. దొంగతనంలో కూడా వాటా ఇస్తానని ఒప్పించింది. బీరువాను కట్ చేసేందుకు ఉండ్రాజవరం గ్రామానికి చెందిన కప్పకాయల సురేంద్ర సాయంతో 10వ తేదీ మధ్యాహ్నం ఇంట్లోకి ప్రవేశించి బీరువాను గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి లక్ష్మీదేవి హారం, నల్లపూసల గొలుసు, చెవి బుట్టల జత, రెండు గాజులు, చెవి కమ్మల జత, చేప లాకెట్ చైన్, సాధారణ చైన్, గుళ్ల చైన్, పాపిటబొట్టు ఇలా సుమారు 198 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.10 వేల నగదు వారు దోచుకుపోయారు. ఆ వస్తువుల విలువ రూ.12 లక్షల 55 వేల ఉంటుందని సీఐ తెలిపారు. తెలిసినవారే ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారన్న అనుమానంతో ఆ కోణంలో విచారించారు. శనివారం తణుకువెళ్లి బంగారు నగలు విక్రయించేందుకు కానూరు వద్ద దొంగతనానికి పాల్పడిన ముగ్గురు కలిశారు. దీంతో వారిని అరెస్ట్ చేసి బంగారు అభరణాలు, నగదు స్వాధీనం చేసుకుని కోర్టుకు పంపామని సీఐ తెలిపారు. దొంగతనం జరిగిన ఒక్కరోజు వ్యవధిలోనే కేసును చేధించిన సీఐ తిలక్, ఎస్ఐ కె.జగన్మోహనరావు, సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

డీజే విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

బ్లేడ్లతో దాడి

ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు



గాయపడిన యువకులు

రావులపాలెం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో జరిగిన పోలేరమ్మ జాతరలో డీజే పాటల విషయంలో ఇరువర్గాల మధ్య ఏర్పడిన ఘర్షణ కారణంగా ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని పొడగట్లపల్లిలో పోలేరమ్మ జాతర సందర్భంగా డీజే సౌండ్స్ ఏర్పాటు చేశారు. డీజే వెంట శనగనపూడి దిలీప్‌కుమార్‌తో పాటు అతడి స్నేహితులు డ్యాన్స్ చేస్తున్నారు. ఆ సమయంలో సరిపెళ్ల కిరణ్‌బాబు, కొల్లి దిలీప్, పులిదిండి వంశీ, రొక్కాల నాగరాజు, కొల్లి ప్రవీణ్‌తో పాటు మరో యువకుడు మరో పాటను ప్లే చేయ్యమని కోరగా దానికి దిలీప్‌కుమార్, స్నేహితులు నిరాకరించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ ఏర్పడింది. దిలీప్‌కుమార్, స్నేహితులపై ఆరుగురు బ్లేడ్లతో దాడి చేశారు. దీంతో దిలీప్‌కుమార్, కుసంపూడి జ్యోతి శివసాయిప్రకాష్ పృధ్వీరాజ్‌కు తీవ్ర గాయాలు కావడంతో కొత్తపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రాము తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/ రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. Cell: 9550648668
AJD:207821

అమ్మకమునకు కలవు

100 గజాల ఇల్లు మరియు 200 చదరపు గజాల స్థలం జగన్నాథపురం అమ్మకమునకు కలదు. స్థలం గజం 16000/- సెల్: 9705843873
AJD:207886

FLAT FOR SALE

22.49లక్షలకే 2BR, 25.49లక్షలకే 3BR, గేటెడ్ కమ్యూనిటీ, పార్క్, గుడి 24X7 సెక్యూరిటీ, ఫంక్షన్‌హాల్, CC కెమెరాస్ బిగ్ (SUV) పార్కింగ్, గ్రౌండ్‌ఫ్లోర్ నన్నయ వద్ద, Rjy సెల్: 8185079755
AJD:7081

గొడౌన్ అమ్మకము లేదా లీజు

కాకినాడ 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 8000 చ॥అ॥ మొత్తం లేదా విడిగా (4X365 చ॥గ॥లు) నెలకు 1,00,000 (లక్ష) పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకము లేదా అద్దె / లీజు ఇవ్వబడును. సెల్: 9949343008
AJD:

4 Lines CLASSIFIED Rs.230/- Only

ముగిసిన నది సినిమా షూటింగ్


సినిమా షూటింగ్‌లో మహర్షి ఉద్వా, నాజర్

మోతుగూడెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెం పరిసర ప్రాంతాల్లో నది చిత్ర బృందం 38రోజుల పాటు చేసిన షూటింగ్ ముగిసింది. ఈ చిత్రంలో హీరోగా మహర్షి ఉద్వా, ముఖ్య పాత్రలో నటుడు నాజర్ నటించారు. కొన్ని సన్నివేశాలు డొంకరాయి డ్యాంపక్కన, కూనవరం, వీఆర్‌పురంలో తీశారు. ఈ సినిమాకు డైరెక్టర్ ఆదిత్య వెంపాటి కాగా నిర్మాతలు బ్రైడన్ బెంట్, కృష్ణ మామిడి.

పోగొట్టుకున్న బ్యాగు అందజేత

తుని రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న ప్రయాణికుల బ్యాగును రైల్వే పోలీసులు అందజేశారు. తునికి చెందిన తూనికుంట్ల లలిత, ఫణికుమార్‌లు తమ బ్యాగు తుని రైల్వేస్టేషన్ పరిధిలో పోగొట్టుకుని ఉండడంతో బ్యాగుని రైల్వే పోలీసులు కనుగొని బ్యాగులో గల 36 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు రూ.3లక్షల నగదును పోలీసులు అందజేశారు.

ఉత్సాహంగా...

చేబ్రోలులో రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలు

సీనియర్స్ విజేత కొవ్వాడ

జూనియర్స్ విజేత వడిశలేరు




పోటీలో పరుగులు తీస్తున్న ఎడ్లు


సీనియర్స్ విజేతకు బహుమతి ప్రదానం


జూనియర్స్ విజేతకు బహుమతి అందజేత

గొల్లప్రోలురూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలులో శనివారం రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. సీతారామస్వామి ఆలయ కమిటీ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, అనకాపల్లి, బాపట్ల, కృష్ణా, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలు, తెలంగాణాలోని హైదరాబాద్ నుంచి ఎడ్ల జతలు తరలివచ్చాయి. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసం పక్కనే ఉన్న పుంతరోడ్డులో నిర్వహించిన ఈ పోటీల్లో సీనియర్స్ విజేతలకు ఓదూరి నాగేశ్వరరావు, కిషోర్‌లు, చేదులూరి దత్తుడు, గవర్రాజు, సారిపల్లి లోవరాజులు.. జూనియర్స్ విజేతలకు అల్లం దొరబాబు, ఓరుగంటి చిన్ని, సారిపల్లి శ్రీను, కర్రి చిట్టిబాబు నగదు పురస్కారాలు, షీల్డులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా యనమల కృష్ణుడు, సిద్దా నానాజీ, సామర్లకోట రామకృష్ణ వ్యవహరించారు.

విజేతలు వీరే

సీనియర్స్ విభాగంలో నిర్దేశించిన దూరాన్ని కాకినాడ జిల్లా కొవ్వాడ మట్టా నవనీత్ శ్రీ మణికంఠకు చెందిన ఎడ్ల జత 6 నిమిషాల 56సెకన్ల 78 పాయింట్ల సమయంలో పరుగెత్తి ప్రథమస్థానంలో నిలవగా, కోనసీమ జిల్లా గుమ్మిలేరు కోరా తేజ చౌదరి ఎడ్ల జత 7-01-28 సమయంలో, మండపేట వేగుళ్ల తేజ చౌదరి ఎడ్ల జత 7-08-09సమయంలో పరుగెత్తి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. జూనియర్స్ విభాగంలో తూర్పుగోదావరి జిల్లా వడిశలేరు సిద్ధి వినాయక ధరణి శ్రీనివాస్‌కు చెందిన ఎడ్ల జత 4-42-65 సమయంలో పరుగెత్తి తొలి స్థానం సాధించగా, హైదరాబాద్‌కు చెందిన కె.సతీష్ ఎడ్లజత 4-45-09 సమయంలో, కాకినాడ జిల్లా గొల్లప్రోలు నిమ్మకాయల నూకరాజు ఎడ్ల జత 4-48-40, వన్నెపూడి బవిరిశెట్టి మణికి చెందిన ఎడ్ల జత 4-50-56 సమయంలో పరుగెత్తి వరుసగా 2, 3, 4 స్థానాల్లో నిలిచాయి.

నేడు వెలుగుబందలో...

రాజానగరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం వెలుగుబందలో గ్రామదేవత శ్రీసత్తెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 13న కూటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు రౌండ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో తొలిసారిగా రౌండ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ పోటీలను జీఎస్ఎల్ వైద్య విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ గన్ని బాస్కరరావు ప్రారంబిస్తారన్నారు. వివరాలకు 9000662999లో సంప్రదించాలని కోరారు.

త్రివిధ దళాలు.. అదిరే విన్యాసాలు

కాకినాడ సముద్రతీరంలో

ఆరో రోజు 'టైగర్ ట్రయింఫ్ -2025'

భూమి, సముద్రం, ఆకాశంలో ప్రదర్శనలు




సాగరతీరంలో విన్యాసాల దృశ్యాలు

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కాకినాడ సముద్రతీరంలో గత 6 రోజులుగా నిర్వహిస్తున్న టైగర్ ట్రయింఫ్ విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. భారత్- అమెరికా దేశాలు సంయుక్తంగా నిర్వహిస్తోన్న టైగర్ ట్రంఫ్ విన్యాసాల్లో భాగంగా శనివారం ఇరుదేశాల త్రివిధ దళాలు పోటాపోటీగా భూభాగం, సముద్రం, ఆకాశంలో విన్యాసాలు నిర్వహించాయి. సూర్యారావుపేట నేవెల్ ఎన్‌క్లేవ్‌లో టైగర్ ట్రయింఫ్-2025లో భాగంగా భారత్-అమెరికా యంపీబియస్ విన్యాసాల్లో ఇరుదేశాలకు చెందిన సుమారు 1000 మంది త్రివిధ దళాల సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యంగా యుద్ధ సమయంతో పాటూ తుఫాన్లు, విపత్తుల వేళ అనుసరించాల్సిన వ్యూహం, అందించే సహా య పునరావాస సమయాల్లో ఏ కార్యక్రమాలు చేస్తారో ఇరుదేశాల సైనిక దళాలు ప్రదర్శించారు. హోవర్ క్రాఫ్ట్‌లు, యుద్ధ ట్యాంకులు, యుద్ధ హెలికాప్టర్ల వినియోగం, భద్రత, అత్యాధునిక ఆయుధాలను వినియోగించే శత్రుదేశాలపై ఎలా దాడులు చేస్తారో సంయుక్తంగా విన్యాసాలు చేశారు. యుద్ధ సమయాల్లో గాయపడిన త్రివిధ దళాల సభ్యులకు ఏ విధంగా ప్రథమ చికిత్స, వైద్య సేవలు తదితర వాటిపై ప్రదర్శించారు. శనివారంతో యుద్ధ విన్యాసాలు ముగిసినట్టేనని భావిస్తున్నారు.



వడగాల్పులు వర్షపు చినుకులు

ఎండలు మండిపోతున్నాయి. రాజమహేంద్రవరంలో శనివారం మధ్యాహ్నం తీవ్ర వడగాల్పులకు ప్రజలు అపసోపాలు పడ్డారు. అయితే సాయంత్రం అకస్మాత్తుగా వర్షం రావడంతో ఎంతో ఉపశమనం పొందారు.

ఫొటోగ్రాఫర్- రాజమహేంద్రవరం



అన్నవరం దేవస్థానం కొండపై...

మహిళ మెడలో బంగారం చోరీ


చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ప్రత్తిపాడు సీఐ, అన్నవరం ఎస్ఐ

అన్నవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానం కొండపై ఒక వివాహానికి హాజరైన మహిళ మెడలో బంగారు హారం, నెక్లెస్‌ను ఇద్దరు దుండగులు అపహరించుకుపోయారు. రంగంపేట మండలం కోటపాడు గ్రామానికి చెందిన మహిళ అన్నవరం దేవస్థానంలో వివాహానికి హాజరయ్యారు. శుక్రవారం రాత్రి సత్యగిరి జంక్షన్ వద్ద తమ బృందంతో ఎదురుచూస్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలోని వస్తువులు తెంచుకునిపోయారు. వాటి విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. సంఘటన ప్రాంతాన్ని శనివారం ప్రత్తిపాడు సీఐ సూరి అప్పారావు, అన్నవం ఎస్ఐ హరిబాబు పరిశీలించి కమాండ్‌కంట్రోల్ రూంలో సీసీ ఫుటేజీ ఆధారంగా కొన్ని గుర్తులు గుర్తించారు. ఫుటేజీ క్లారిటీగా లేదని, సంఘటన జరిగిన ప్రాంతంలో వెలుగు లేకపోవడంతో దుండగులు రెక్కీ నిర్వహించి దాడికి పాల్పడినట్టు భావిస్తున్నామన్నారు.

మనస్తాపంతో ఉరేసుకుని బాలిక ఆత్మహత్య

విఆర్‌పురం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మనస్తాపానికి గురై బాలిక ఉరి వేసుకుని మృతిచెందింది. బాలిక తల్లి తెలిపిన వివరాల ప్రకారం.. 2నెలల క్రితం ఏడుగురాళ్ల పల్లి పంచాయతీ బాయిబొక్క గ్రామం నుంచి కూలీ పనుల కోసం జీడిగుప్ప గ్రామానికి కొండా కుంచమ్మ (15), తల్లి బుల్లెమ్మ వచ్చారు. వారం రోజుల నుంచి ఇంటికి వెళదామంటూ మారాం చేస్తూ పనికి వెళ్లకుండా మకాం దగ్గరే ఉంటుంది. గురువారం తల్లి బుల్లెమ్మ కూలీ పనికి వెళ్లి సాయంత్రం వచ్చి చూస్తే కుంచమ్మ లేదు. చుట్టుపక్కల వెతుకుతుండగా చెట్టుకు వేలాడుతూ శవమై కనిపించింది. ఈ విషయాన్ని గురువారం రాత్రి పోలీసులకు బుల్లెమ్మ తెలపడంతో వీఆర్‌పురం ఎస్ఐ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. శుక్రవారం కోతులగుట్ట ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుంచమ్మ మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

క్రికెట్ బెట్టింగ్...

ఇద్దరి అరెస్టు

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణం రామదుర్గావీధిలో క్రికెట్ బెట్టింగ్ స్థావరంపై పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో రామదుర్గావీధిలో 2 అంతస్థుల భవనాన్ని కోనాల శ్రీనివాసరెడ్డి 2 సంవత్సరాల క్రితం అద్దెకు తీసుకుని క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. బెట్టింగ్‌కు కావలసిన టీవీ, ల్యాప్‌ట్యాప్, ఫోన్లు ఏర్పాటు చేసుకుని సహాయకుడిగా మా చవరానికి చెందిన రాళ్ల నాగబాబును నెలకు రూ.15వేలు జీతానికి నియమించుకున్నాడు. బెట్టింగులో వచ్చిన లాభాలను జల్సాలకు వాడుకుంటున్నాడు. ఈ మేరకు ఎస్ఐకు వచ్చినసమాచారంతో డీఎస్పీ రఘువీర్ పర్యవేక్షణలో సీఐ ఎం. వెంకటనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి 10.30 గంటలకు ఎస్ఐ నాగేశ్వరరావు సిబ్బందితో దాడిచేశారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.50వేల నగదు, 9 సెల్‌ఫోన్లు, 1 ల్యాప్‌టాప్, టీవీసెట్, సెట్‌టాప్ బాక్సు, జియో ఫైబర్‌బాక్సు, సుజుకీ మోటారు సైకిల్ సీజ్ చేసి కేసు నమోదు చేశారు. కోనాల శ్రీనివాసరెడ్డి, రాళ్ల నాగబాబును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు. క్రికెట్ బెట్టింగ్‌పై ఏ విధమైన సమాచారం తెలిసినా డీఎస్పీ 9440796507, సీఐ 9440796536, ఎస్ఐ 9440796589 నెంబర్లలో తెలియజేయాలని ఎస్ఐ కోరారు.

మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్‌గా 'సుంకువిల్లి'

కాకినాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్‌గా సుంకువిల్లి దొరబాబు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం లీగల్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.ప్రతిభా దేవి జీఓ ఆర్‌టీ నెం 125తో ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్ల పాటు ఈయన ఈ బాధ్యతలు నిర్వర్తిస్తారు. నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు వ్యవహారాలను ఈయన పర్యవేక్షించనున్నారు.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

గత ప్రభుత్వ చిహ్నాలు..

నేటికీ చెరగని స్మృతులు...!

● రేషన్ పంపిణీ వాహనంపై తొలగని జగన్ ఫొటో, నవరత్నాల లోగో



కరపలో రేషన్ పంపిణీ వ్యాన్‌పై తొలగని మాజీ సీఎం జగన్ ఫొటో, నవరత్నాల లోగో

కరప, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): గత జగన్ ప్రభుత్వంలోని చిహ్నాలు నేటికీ చెరగని స్మృతులుగా దర్శనమిస్తున్నా అధికారులు కనీసం పట్టించుకోవడంలేదు. వైసీపీపాలనలో ఎక్కడ పడితే అక్కడ పార్టీ మూడు రంగులు, జగన్ ఫొటో, నవరత్నాలు పథకాలకు సంబంధించిన లోగోలను ముద్రించి స్వామిభక్తిని చాటుకున్న అధికారులు నేటికీ వాటిని తొలగించడానికి ఇష్టపడడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది పైచిత్రంలోని రేషన్ పంపిణీ చేసే వాహనం. మండల కేంద్రం కరపలో శనివారం రేషన్ సరుకులు పంపిణీకి సిద్ధమైన ఈ వ్యాన్‌పై మాజీ సీఎం జగన్ ఫొటో, నవరత్నాల లోగోలు స్పష్టంగా కనిపించాయి. ఆ చిహ్నాలపై నామమాత్రంగా కప్పిన కవర్లు చిరిగిపోవడంతో గత ప్రభుత్వ తాలూకా చిహ్నాలు బహిర్గతమయ్యాయి. అయినా పట్టించుకోని అధికారులు, రేషన్ డీలర్లు ఆ వ్యాన్‌పై ఇంటింటికీ సరుకులను పంపిణీ చేయిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటుతున్నా నేటికీ అధికారుల తీరులో మార్పు కనిపించడంలేదని నాయకులు ఆరోపిస్తున్నారు.

వేళంగిలో బాలిక వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

● తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చిన అధికారులు

కరప, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కరపమండలం వేళంగి గ్రామంలో ఒక బాలికకు వివాహం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను అధికారులు అడ్డుకుని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేశారు. గ్రామానికి చెందిన దొడ్డిపట్ల సత్తిబాబు, అరుణ దంపతులు 17 సంవత్సరాల తమ కుమార్తెకు తుని మండలానికి చెందిన జీని జగదీష్ అనే యువకుడితో ఈరోజు (ఆదివారం) వివాహం చేయడానికి అన్ని ఏర్పాట్లుచేశారు. స్థానికుల సమాచారంతో ఐసీడీఎస్ సీడీపీవో యాసరపు లక్ష్మి, ఎంపీడీవో మట్టపర్తి అనుపమ, తహశీల్దార్ నందిపాటి సత్యనారాయణ, ఎస్ఐ తోట సునీతలు వేళంగి చేరుకుని మైనర్ బాలికకు, ఆమె తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహంవల్ల కలిగే అనర్థాలు వివరించి వివాహాన్ని నిలిపివేయాల్సిందిగా సూచించారు. కాదని వివాహం జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నడకుదురులో కఠెంకోట ఏసురాజు, సుశీల దంపతులు కూడా మైనార్టీ తీరని తమ కుమార్తెకు వివాహం చేయడానికి చేసిన ప్రయత్నాలను ఇటీవలె అధికారులు అడ్డుకున్నారు. ఐసీడీఎస్ కరప సెక్టార్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, వీఆర్‌వో భీమశంకర్ పాల్గొన్నారు.

శృంగార వల్లభస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

పెద్దాపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో తొలి తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి, భూదేవి సమేత శృంగారవల్లభస్వామివారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామివారిని సుమారు పదివేలమంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేకదర్శనం టిక్కెట్ల ద్వారా రూ.1,97,080, అన్నదాన విరాళాల ద్వారా రూ.58,289, కేశఖండన ద్వారా రూ.6,880, తులాభారం ద్వారా రూ.500, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.18,060 మొత్తం రూ.2,80,809 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల హవా

● కాజులూరు విద్యార్థినికి జిల్లా సెకండ్



కాదా దేవిహాసిని

కరప, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): సీనియర్ ఇంటర్ ఫలితాల్లో కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కాదా దేవిహాసిని 976 (ఎంపీసీ) మార్కులు సాధించి కాకినాడజిల్లాలో రెండో స్థానంలో నిలిచింది. కళాశాలలో ద్వితీయ సంవత్సరం పరీక్షలను 93 మంది రాయగా వారిలో 66మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 84మందికి 42మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. బైపీసీ విభాగంలో టేకుమూడి భవానీ 923 మార్కులు, సీఈసీలో 835 మార్కులతో గండి నాగసత్యశ్రీలు సత్తా చాటారు. జిల్లా సెకండ్ సాధించిన దేవిహాసినితో బాటు మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

● ఇంటర్ ఫలితాల్లో వేళంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఫస్ట్ ఇంటర్ పరీక్షలను 58మంది రాయగా వారిలో 39మంది(67శాతం), సెకండ్ ఇంటర్ పరీక్షలను 63మంది రాయగా వారిలో 53మంది(84శాతం) ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎం.హేమసౌజన్య వెయ్యికి 958మార్కులు సాధించి కళాశాల ఫస్ట్‌గా నిలిచింది. కె.మౌనిక 923 మార్కులు సాధించి రెండోస్థానం సాధించింది. బైపీసీలో జీవీ దుర్గారాము 877మార్కులు, సీహెచ్ సుజాత 825 మార్కులు మొదటి రెండుస్థానాల్లో నిలిచారు. సీఈసీలో పి.అమృతవాణి 935 మార్కులు సాధించి ఫస్ట్‌లో నిలవగా ఎస్.స్రవంతి 925 మార్కులతో సెకండ్ ప్లేస్ సాధించింది. కరప హైస్కూల్ ప్లస్‌లో ఫస్ట్ ఇంటర్ విద్యార్థులు 21మంది పరీక్ష రాయగా వారిలో 9మంది (39శాతం) ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇంటర్‌లో 30మంది పరీక్ష రాయగా కేవలం 8మంది(24శాతం) ఉత్తీర్ణులయ్యారు.

పీఆర్ విద్యార్థుల ప్రతిభ

కాకినాడరూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ బోర్డు శనివారం ప్రకటించిన ఫలితాల్లో కాకినాడ పీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి ఉత్తమ మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతుల రాంబాబు తెలిపారు. ద్వితీయ సంవత్సర పరీక్షల్లో 80శాతం మంది, ప్రథమ సంవత్సర పరీక్షల్లో 35 శాతం మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. బైపీసీలో 1000 మార్కులకుగానూ ఎస్.లక్ష్మీ సూర్య కామేశ్వరి 976, స్వర్ణ లక్ష్మి 968 సీఈసీలో ఆర్.గాయత్రి 923, హెచ్ఈసీలో ధీరజ్ 953 మార్కులు పొందారన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు,సిబ్బంది అభినందించారు.



పట్టణంలో విద్యార్థినిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

ప్రగతి విద్యార్థినికి 466 మార్కులు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో కాకినాడ ప్రగతి విద్యాసంస్థల విద్యార్థిని కె.శ్యామలా ప్రజ్ఞ జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకుగానూ 466, హర్షిణి, మాధవి, శ్రీదుర్గలు 465 మార్కులు సాధించినట్లు ప్రగతి చైర్మన్ ఎన్. పూర్ణచంద్రరావు తెలిపారు. బైపీసీలో ఫాజిల్ ఖురేషీ బేగం 440 మార్కులకుగానూ 435, తేజస్వి 433, నాగ మహేశ్వరి 433 పొందారన్నారు. సీనియర్ ఎంపీసీలో టి.హరిణి 1000 మార్కులకు గానూ 988, ఐ.భాగ్యలక్ష్మి 987, బైపీసీలో కె.నిఖిత 986, దివ్య శ్రావణి 984 మార్కులు పొందగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పూర్ణచంద్రరావు, ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన

కాకినాడసిటీ: ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన పీఆర్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అభినందించారు. శనివారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి, శివప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

పిఠాపురం: పిఠాపురం పట్టణంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ సెకండియర్‌లో 63శాతం, ఫస్టియర్‌లో 34శాతం ఉత్తీర్ణత సాధించారు. కళాశాల వొకేషనల్ సెరికల్చర్ విద్యార్థి కాపుగంటి సత్య రాజ్యలక్ష్మి సుధ 977మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచింది. సీఎస్ఈ ఫస్టియర్‌లో బోడపాటి అజయ్ 500 మార్కులకు 477 మార్కులు సాధించాడు. వీరిని ప్రిన్సిపాల్ కేశవరావు అభినందించారు.

ప్రవల్లికకు ఎంపీసీలో 971 మార్కులు

గొల్లప్రోలురూరల్: గొల్లప్రోలు మండలం చేబ్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదివిన ప్రవల్లిక జాయ్ 971 మార్కులు సాధించింది. ప్రవల్లికను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

సామర్లకోట: సామర్లకోట ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలను సామర్లకోట ఎంఈవో శివరామకృష్ణయ్య వెల్లడించారు. ఇంటర్ జనరల్‌కు చెంది 185మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 42మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. వొకేషనల్ కోర్సులలో 95మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. ప్రథమ ఇంటర్‌లో 112 మంది ఉత్తీర్ణులయ్యారు. 48 శాతం ఉత్తీర్ణతా శాతం సాధించారని ఎంఈవో శివరామకృష్ణయ్య చెప్పారు. ప్రభుత్వ కళాశాలలో శిరీష 966 మార్కులతోనూ, ఎం.అనూష 965 మార్కులతోనూ అగ్రస్థానంలో ఉన్నట్లు ఎంఈవో తెలిపారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ప్లస్ టూ ప్రథమ ఇంటర్ 9 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులు కాగా, ద్వితీయ ఇంటర్‌లో 14 మంది ఉత్తీర్ణులు అయ్యారని హెచ్ఎం మీనామాధురి చెప్పారు.

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

సర్పవరం జంక్షన్: ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో కాకినాడరూరల్ పివెంకటాపురం ఏపీ బాలికల జీఎంసీ బాలయోగి గురుకుల ఆశ్రమంకు చెందిన విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణతసాధించి సత్తాచూపారు. కాలేజీ నుంచి మొత్తం 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 67 మంది ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్‌లో71 మంది పరీక్షలు రాయగా 69 మంది ఉత్తీర్ణతసాధించినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ సుశీల తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో (బైపీసీ) కొండ్రపు సాయి బాల అచ్యుత 1000 మార్కులకు గానూ 971 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందన్నారు. ఎంపీసీ విభాగంలోకలవల అనిత 1000 మార్కులకు 970 సాధించిందన్నారు. సీనియర్ ఇంటర్‌లో 900 మార్కులకు పైగా 22 మంది విద్యార్థులు ఉన్నారని, జూనియర్ ఇంటర్‌లో 400 మార్కులకుపైబడి 22 మందిఉన్నారన్నారు. అత్యుత్తమ నాణ్యమైనవిద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు, ప్రతిభా పాటవాలతోవిద్యార్థులు తమ కాలేజీకి మంచి పేరుతీసుకువచ్చారని విద్యార్థులను అభినందించారు.

వైభవంగా చండీ హోమం

పెద్దాపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక మరిడమ్మ దేవస్థానంలో శనివారం చైత్రశుద్ధ పౌర్ణమి తిథి పురస్కరించుకుని చండీ హోమం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేశారు. హోమం నిర్వహించి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మకు ప్రముఖుల పూజలు

పట్టణంలో ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంకు శనివారం విజయవాడ వెలగపూడి హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ కె.కోటేశ్వరరావు, రాజమండ్రి కోర్టు జడ్జి ఎం.జగదీశ్వరి హాజరయ్యారు. ఈసందర్భంగా అమ్మవారి దర్శనం చేయించి వేదాశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం సహాయకమిషనర్ కె.విజయలక్ష్మి, సిబ్బంది రమణ ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నానాజీ



కేదారశెట్టి నానాజీని అభినందిస్తున్న సంఘం రాష్ట్ర నాయకులు

గొల్లప్రోలు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య సంఘం గొల్లప్రోలు పట్టణం, మండలశాఖ అధ్యక్షుడిగా కేదారశెట్టి నానాజీ ఎన్నికయ్యారు. గొల్లప్రోలులో శనివారం రాత్రి జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఆర్యవైశ్యుల సంక్షేమానికి పాటుపడతానని నానాజీ తెలిపారు. నానాజీని సం ఘం రాష్ట్ర నాయకులు కుసుమించి పాపారావు, గొల్లపూడిసాయి చలమయ్య, దంగేటి రామకృష్ణ అభినందించారు.

సోము వీర్రాజుకు మంత్రి పదవి ఇవ్వాలి

సామర్లకోట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో బీజేపీ ఎమ్మెల్సీగా ఇటీవల ఎంపికైన బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుకు మంత్రి పదవి ఇవ్వాలని పెద్దాపురం నియోజకవర్గ బీజేపీ నాయకులు డాక్టర్ గౌరకపూడి చిన్నయ్యదొర కూటమి ప్రభుత్వానికి సూచించారు.ఎమ్మెల్సీగా ఎన్నికైన వీర్రాజును బీజేపీ నాయకులు చిన్నయ్యదొర ఆధ్వర్యంలో పూలమాలవేసి అభినంది ంచారు.

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గొల్లప్రోలు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు పట్టణానికి తాటిపర్తి బోర్లు నుంచి నీరు సరఫరా అయ్యే తాగునీటి పైపులైన్లకు నగరపంచాయతీ అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఈ పైప్‌లైన్లు నుంచి నీరు లీకు అవ్వడంతో పాటు తాగునీరు కలుషితం అవుతున్నదని పేర్కొంటూ ఆంధ్రజ్యోతిలో ప్రచురితమయిన వార్తా కథనంపై అధికారులు స్పందించారు. లీకులు ఉన్న ప్రాంతాలను గుర్తించి పైపులు తొలగించి మరమ్మతులు నిర్వహిస్తున్నారు. ఎక్కడా లీకులులేకుండా చర్యలు చేపట్టామని కమిషనరు కనకారావు తెలిపారు.

శ్రీరాముడికి ఎమ్మెల్యే చినరాజప్ప పూజలు

సామర్లకోట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి మహాపర్వదినాలు ముగింపు పురస్కరించుకుని శనివారం సామర్లకోట మఠంసెంటర్ శ్రీవీరభద్ర శ్రీరామాలయంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పూజలుచేశారు. ఆలయ పండితులచే నిర్వహించిన ఈ పూజలలో ఎమ్మెల్యే చినరాజప్ప ఉత్సవమూర్తులను దర్శించి ప్రసాదాలు స్వీకరించారు.

ప్రతీ గ్రామానికి సురక్షిత తాగునీరు అందిస్తాం

● ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రతీ గ్రామానికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని చదలాడ, తిరుపతి తూర్పుపాకలు, మర్లావ గ్రామాల్లో జలజీవన్ ద్వారా నిర్మించిన తాగునీటి ట్యాంకులను ఆయన కొండా చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు)తో కలిసి శనివారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో భవిష్యత్‌లో మరిన్నినిధులను తీసుకువచ్చి ప్రతీ గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అంది ంచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్య క్షుడు కొత్తిం వెంకటశ్రీనివాసరావు(కోటి), గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, సర్పంచ్‌లు మొయిళ్ల కృష్ణమూర్తి, తోట రామకృష్ణ పాల్గొన్నారు.

మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

సామర్లకోట: మహిళలు స్వశక్తితో ఎదిగి ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రవ్యాప్తంగా కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేసి శిక్షణ ఇస్తుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సా మర్లకోట సంగీతరావుపేట టీవీఆర్ కమ్యూనిటీ హాలు నందు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన కుట్టుశిక్షణా కేంద్రాన్ని ఎమ్మెల్యే చినరాజప్ప ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పి.రాయవరంలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

పిఠాపురం రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మండలం పి.రాయవరంలో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలు శనివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. అంబేద్కర్ జయంతోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 15 టీమ్‌లు పాల్గొంటున్నాయి. కార్యక్రమంలో ఎక్సైజు ఎస్ఐ విజయకుమార్, మాజీ సొసైటీ అధ్యక్షులు మాదేపల్లి శ్రీను, విజయబాస్కరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాదగయ క్షేత్రంలో వైభవంగా చండీహోమం

పిఠాపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని పాదగయ క్షేత్రంలో శనివారం చండీహోమాన్ని నిర్వహించారు. స్వయంభూ కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయ స్వామి, ఆది శంకరాచార్య ప్రతిష్ఠించిన రాజ రాజేశ్వరీదేవి, అష్టాదశ శక్తి పీఠాల్లో దశమ శక్తి పీఠం అధిష్ఠాన దేవత అయిన పురుహూతికా అమ్మవార్లు ఉన్న ఈ క్షేత్రంలో ప్రతి పౌర్ణమికి చండీహోమాన్ని నిర్వహిస్తున్నారు. వేదపండితుల మంత్రోశ్చారణలతో యాగాన్ని జరిపించగా 15మ ంది దంపతులు ఇందులో పాలు పంచుకున్నారు. యాగంలో పాల్గొన్నవారికి శేషవస్త్రాలు అందజేశారు. ఆలయ పండితులు వింజమూరి సుబ్రహ్మణ్యశర్మ, అల్లంరాజు చంద్రమౌళి పూజాది కార్యక్రమాలు జరిపించగా, పాదగయ కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'మద్యం, సారాకు ప్రజలు దూరంగా ఉండాలి'

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) :మద్యం, నాటుసారాకు ప్రజలు దూరంగా ఉండాలని, నాటుసారా తాగడం వలన అనారోగ్యాల బారిన పడుతున్నారని, నాటు సారా రహిత సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ వై.చైతన్యమురళి, జిల్లా ఎక్సైజ్ అధికారిణి ఎం.కృష్ణకుమారి కోరారు. శనివారం కాకినాడరూరల్ వాకలపూడి యాదవపేట కమ్యూనిటీ హాల్లో గల స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్‌లో మద్యం తాగడం వలన కలిగే దుష్పరిణామాలపై ఏర్పాటుచేసిన కేర్ జిల్లాస్థాయి అవగాహన కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీ ఎడిక్షన్ సెంట ర్, నవోదయం-2, నాటుసారా నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. నవోదయం పోస్టర్స్‌ని పంపిణీ చేసిఅనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కమిషనర్ ఎం.జయమౌనిక, సీఐలు కె.రామ్మోహనరావు, టి.నిరంజన్‌రావు, ఎస్ఐలు కుమార్, మోహన్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

కరప, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఎంఈవోలు కొప్పుల బులికృష్ణవేణి, పత్తి సత్యనారాయణలు సూచించారు. గురజనాపల్లి గ్రామంలో శనివారం హెచ్ఎం ఎం.సాయిమోహన్, ఇతర ఉపాధ్యాయులతో కలిసి ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించి తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తిచేశారు. అనంతరం పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామంటూ హామీ ఇచ్చి ఆమేరకు అడ్మిషన్ ఫారాలు పూర్తిచేసి ఇచ్చారు. స్థానిక హైస్కూల్ స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరిస్తూ గురజనాపల్లి గ్రామ ప్రధానకూడలి, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద సొంత ఖర్చుతో ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి ఆదర్శంగా నిలిచారు. ఉపాధ్యాయులు ప్రసాదరావు, వెలుగుబంట్ల వీరవెంకటరమణమూర్తి, పులపకూర వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్‌తో పిల్లలను పాఠశాలల్లో చేర్చాలి

సామర్లకోట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): విద్యాశాఖలో ఉన్న ప్రతీఒక్కరూ చిన్నారుల తల్లితండ్రులను చైతన్య పరిచి బడి ఈడు పిల్లలను తిరిగి బడిలో చేర్చేందుకు కృషిచేయాలని సర్వశిక్ష అభియాన్ సీఎంవో చామంతి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం సామర్లకోట అయోధ్యరామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నూతనంగా చేపట్టిన విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ రిజిష్టర్లను సీఎంవో తనిఖీలు నిర్వహించారు. ప్రతీ పాఠశాలలో బోగస్ ఎన్‌రోల్‌మెంట్ లేకుండా ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు వై.శివరామకృష్ణయ్య, పట్టపగలు పుల్లయ్య, తోటకూర సాయిరామకృష్ణ, హనుమంతరావు తదితర ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు తక్షణం చెల్లించాలి

● వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

పిఠాపురంరూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన కూలీలకు రావాల్సిన వేతన బకాయిలను తక్షణం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేఎస్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పిఠాపురం మండలం పి.రాయవరంలో శనివారం ఊబా బుల్లబ్బాయి అధ్యక్షతన జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11 వారాలుగా కూలీలకు చెల్లింపులు జరగడం లేదన్నారు. కూలీలందరికి పనులు కల్పించాలని చెప్పినా అమలు కావడం లేదని విమర్శించారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు కూరాకుల సింహాచలం, నాయకులు భూలోకం, రాఘవ, సింహాచలం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ విజయోత్సవం

పిఠాపురం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పిఠాపురంలోని ఆలయాల్లో హనుమాన్ విజయోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో జరిపారు. పట్టణంలోని పుల్లయ్యకాలువ వీధిలోని పురాతన కోదండ రామాలయంలో కొలువుదీరిన రాముల వారికి, ఆంజనేయస్వామికి నాగవల్లి పత్ర సహిత సింధూరఅర్చన నిర్వహించారు. అప్పా లు, పండ్లు నివేదన చేశారు. అర్చకుడు పి.విజయజనార్ధనాచార్యులు మంగళహారతి సమర్పి ంచి భక్తులకు ప్రసాదాలు అందించారు.



టీటీడీ గోవుల మరణాలపై 'భూమన' అసత్య ప్రచారం

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసబాబా



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసబాబా

కాకినాడసిటీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): టీటీడీ గోవుల మరణాలపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం సాగిస్తున్నారని, మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా కుట్రలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ కాకినాడజిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా మండి పడ్డారు. శనివారం సాయంత్రం స్థానికజిల్లా టీడీపీ కారాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడీ గోశాలలో 100ఆవులు మరణించాయని కరుణాకరరెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమన్నారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, ఇతరత్రా వ్యాధులతో నెలకు పదివరకు మృత్యువాత పడుతుంటాయన్నారు. ఇవి గత ఐదేళ్ల గణాంకాలు చూస్తే ఈ విషయం స్పష్టమవు తుందన్నారు. గడచిన మూడు నెలల్లో ఈ విధంగా 40 ఆవులు వరకు మృత్యువాత పడటం జరిగిందన్నారు. అయితే కరుణాకరరెడ్డి ఆవులు మరణించినట్లు చూపిస్తున్న ఫొటోలు ఇక్క డివి కావన్నారు. ఎక్కడివో ఫొటోలు తెచ్చి టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, టీటీడీ మీద తప్పుడు ఆరోపణలు చేస్తే కఠినచర్యలు తప్పవని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస బాబా హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ములసా బాబూరావు, ఎం.నాగేశ్వరరావు, పి.సత్యనారా యణ పాల్గొన్నారు.

ఆంజనేయరెడ్డి సేవలు అభినందనీయం

● ఎమ్మెల్యే పంతం నానాజీ



భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రెండున్నర దశాబ్దాలుగా ప్రయాణికుల దాహార్తిని తీరుస్తున్న చిరు వ్యాపారి అన పాల ఆంజనేయరెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. శనివారం రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీవద్ద అనపాల ఆంజనేయరెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న చలివేంద్రం ఏర్పాటుచేసి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని మజ్జిగ, తాగునీరు చలివేంద్రం, పక్షులకు ఆహా రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ సామాన్లు విక్రయిస్తూ వచ్చిన ఆదాయంలో నుంచి సగభాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమన్నారు. వేసవిలోనే కాకుండా ఏడాదంతా ప్రయాణికులకు చలివేంద్రం ఏర్పాటుచేసి దాహార్తిని తీర్చడం సామాన్య విషయం కాదన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాదరావు, కరెడ్ల గోవిందు, శిరంగు శ్రీనివాసరావు, పాండ్రంకి రాజు, కుడుపూడి బాలాజీ, తురగా సంతోష్, పుల్ల శ్రీరాములు, సతీష్ పాల్గొన్నారు.

'ప్రజలకు ఆహ్లాదం కోసం పార్కుల నిర్మాణం'

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సాయం సమయాన ఆనందంగా గడిపేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన పార్కుల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. శనివారం రమణయ్యపేట శివారు ఎఫ్‌సీఐ కాలనీలో జెమిని ఆయిల్స్ రూ.45 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న పార్కు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు, కోరికల మేరకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సాయంత్రం, ఉదయం పార్కులో వాకింగ్ చేసుకుని ఆరోగ్యంగా జీవించే రీతిలో పూర్తిస్థాయిలో పార్కులో మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. పార్కు నిర్మాణానికి నిధులు సమకూర్చి, భూమి పూజచేయడానికి విచ్చేసిన ఎమ్మెల్యే నానాజీకి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో పసుపులేటి సతీష్, గ్రామ కార్యదర్శి జొన్నాడ నరసింహారావు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ఎమ్మెల్యే పూజలు

కాకినాడసిటీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పెదపూడి మండలం సంపరలో గ్రామదేవత శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవాల సందర్భంగా శనివారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎన్డీఏ నాయకులు, సంపర గ్రామ ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, గొడారిగుంట శంతనపురి కాలనీ, డో.నెం.70-16ఎ-29 **కాపురస్తులు కూనిశెట్టి లక్ష్మణరెడ్డి గారి భార్య శ్రీమతి గీత కుమారి కూనిశెట్టి అను వారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై తెలుపుతున్న ప్రకటన వివరములు. నా క్లయింటు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం, వేగాయమ్మ పేట మెయిన్‌రోడ్ డో.నెం. 3-37 కాపురస్తులు కుడుపూడి శ్రీనివాసు గారి భార్య శ్రీమతి కుడుపూడి శ్రీ విజయ నీరజ అనువారు నుండి కొనుగోలు చేయునిమిత్తము అగ్రిమెంటు పొంది యున్నారు. ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని కుడుపూడి శ్రీ విజయ నీరజ గారు ది.08-02-2023 సంవత్సరం తేదీన రామచంద్రపురం మండలం ద్రాక్షారామ, వేగాయమ్మపేట డో.నెం.1-57 కాపురస్తులు భావరాజు (లేటు) మురళీధర రావు గారి కుమారులు భావరాజు వి.వి.వి.బి.లక్ష్మీపతిరావు వగైరాలు వలన క్రియం పొంది ది.09-02-2023 సం॥రం॥తేదీన దస్తావేజు నెం. 572/2023 దస్తావేజును సర్పవరం సబ్‌రిజిస్ట్రారు నుండి రిజిస్ట్రీ చేయించు కొని సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నారని తెలియజేయుచున్నారు. కావున ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింటు కొనుగోలు విషయమై ఎవరికైనా అభ్యంతరములున్న యెడల ఈ దిగువ తెలిపిన అడ్రస్‌కు వ్రాతపూర్వకంగా ఏడు రోజుల లోపు తెలియజేయవలెను. లేని యెడల ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి నిర్వివాద నిష్పేచి ఆస్తి అని భావించి నా క్లయింటు శ్రీ విజయ నీరజ నుండి క్రియం పొందుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: కాకినాడ జిల్లా, కాకినాడ మండలం, సర్పవరం సబు-రిజిస్ట్రారులో చేరిన, కాకినాడ మునిసిపల్ కార్పోరేషన్ ఏరియాకు చెందిన పాత వార్డు నెం.2 రు, ప్రస్తుత వార్డు నెం.30 రు, బ్లాకు నెం. 70రు లోని కాకినాడ, సూర్యారావుపేట శివారు గొడారిగుంట గ్రామం తాలూకు రీ.సర్వే నెం. 228/10 & 228/11 రు తాలూకు య.1.00ట్లు భూమిని యితరుల భూమితో కలిపి యిండ్ల స్థలములు, ప్లాట్లుగా విభజించి, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే ఎల్.పి.నెం.100/1992 రుగా గాయత్రీ నగర్ అను పేరుతో అప్రూవ్ చేయించిన ప్లాను దాఖలా ప్లాటు నెం.14రు చ.గ.317లు లేక 265.04 చ.మీల ఖాళీ స్థలముకు (వెకేంట్ ల్యాండ్ టాక్స్ అసెస్‌మెంట్ నెం.30ఎ/25682 రు గల ఖాళీ స్థలముకు) హద్దులు, కొలతలు వివరం. (యీ స్థలం డోరు నెం. 70-16-168రు గల యింటికి సమీపములో గలదు). **తూర్పు:** అ.55-0 లు లేక 16.76 మీ. - ప్లాటు నెం.15 రు స్థలం. **పడమర:** అ.62-0 లు లేక 18.90 మీ.- రోడ్డు. **ఉత్తరం:** అ.45-6 లు లేక 13.86 మీ.- రోడ్డు. **దక్షిణం:** అ.52-0 లు లేక 15.85 మీ. -ప్లాటు నెం.19 రు స్థలం.

సదరు హద్దులు మధ్యస్థమయిన చ.గ.317 లు ఖాళీ స్థలం, అందలి మామూలు మార్గములు, యీజిమెంటు హక్కులు వగైరా యావత్తు సర్వం సహా.

సుంకవిల్లి దొరబాబు, అడ్వకేట్
డో.నెం. 2-17D-6, రవీంద్ర భారతి స్కూల్ ప్రక్కన, వెంకట్‌నగర్, కాకినాడ. సెల్: 9848369224

భూముల కౌలు హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, మండలం మరియు కాకినాడ, దేవాలయం వీధిలో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానమునకు గల భూములు ఈ క్రింది పట్టిక నందు పొందుపరిచిన ప్రకారము దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో టెండర్-కమ్-బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును.

క్ర. నెం.	భూమి గల గ్రామం మండలం & జిల్లా	భూమి సర్వే నెం. వర్గీకరణ	భూమి విస్తీర్ణము యం. సెంట్లు	ధరావత్తు సొమ్ము రూ.	కౌలు కాలపరిమితి	బహిరంగ వేలంపాట జరుపబడు ప్రదేశం
1	[illegible] (గ్రా) కరప (మం)	366/5 పల్లం	1-54	5000/-	2025-2026 నుండి 2027-2028 (3సం॥ములు)	[illegible]
2	[illegible] (గ్రా)	559/1	1-15	5000/-	2025-2026 నుండి 2027-2028 (3సం॥ములు)	[illegible]

పాట ముఖ్య షరతులు: 1. పాటలో పాల్గొను ప్రతి ఒక్కరు పైన తెలిపిన విధంగా ప్రథమ ధరావత్తుగా చెల్లించి [illegible] 2. హెచ్చుపాటదారు ధరావత్తు తప్ప మిగిలిన వారి ధరావత్తులు పాట అనంతరం వాపసు ఇవ్వబడును. 3. [illegible] 4. [illegible] 5. [illegible] 6. [illegible]

కాకినాడ
ది.10-04-2025

కార్యనిర్వహణాధికారి
సెల్: 9989802349

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

తొండంగి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పిఇ చిన్నయ్యపాలెంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. టీడీపీ మండల ఉపాధ్యక్షుడు నరహరి శెట్టి సూర్యప్రకాష్, వడ్డిరాంబాబు, తదితరులు పని జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి అందించారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

ఇంటర్‌లో సత్తాచాటిన విద్యార్థులు


ప్రథమస్థానం పొందిన వీరభవానీ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏపీఆర్ గురుకుల పాఠశాలలో ఎం.వీరభవానీ ఎంపీసీలో 909 మార్కులతో మండలంలో ప్రథమస్థానంలో నిలిచింది. ఈ పాఠశాలలో వై.త్రిష రమాదేవి బైపీసీలో 900 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం సాధించింది. కళాశాలలో మొత్తం 132మంది విద్యార్థినులకు 77మంది విద్యార్థులు (58శాతం) ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కె.ఇందిర ప్రియదర్శిని బైపీసీలో 860మార్కులు సాధించి మండలంలో మూడో స్థానం సాధించిందని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రావి శిరీష తెలిపారు. రాజవొమ్మంగి హైస్కూల్ ప్లస్ బాలికల కళాశాలలో 15 మందికి 9మంది ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ తెలిపారు.

సత్తాచాటిన పి.యర్రగొండ విద్యాకుసుమాలు


హరిచందన సాయిప్రియ, శ్రీసునంద

వై.రామవరం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని పి.యర్రగొండ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులు ఇంటర్ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో దూరిపల్లి శర్వాణి శ్రీసునంద 464, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కడల హరిచందన సాయిప్రియ 981 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 90మందికి 66మంది (73.35శాతం) ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 69మందికి 66మంది (95.65శాతం) ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఎన్.వసంత కుమారి తెలిపారు.

ఇంటర్‌లో టాపర్‌గా గిరి పుత్రిక

మారేడుమిల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్ర జ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో కదల హరిచందన సాయిప్రియ 981మార్కులతో అల్లూరి సీతారామరాజు జిల్లా టాపర్‌గా నిలిచింది. మారేడుమిల్లి మండలం పందిరిమామిడికోట గ్రామానికి చెందిన కదల నారాయణరెడ్డి, వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె హరిచందన సాయిప్రియ వై.రామవరం మండలం పి.యర్రకొండ ఏపీఆర్ కాలేజ్‌లో ఎంపీసీ గ్రూప్ ద్వితీయ సంవత్సరం 981 మార్కులతో టాపర్‌గా నిలిచింది. సాయిప్రియను ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు.

మారేడుమిల్లిలో...

మారేడుమిల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీఆర్ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరం 80.50శాతం, ద్వితీయ సంవత్సరం 83.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం పి.రవీంద్రరెడ్డి ఎంపీసీ 457, ద్వితీయ సంవత్సరం ఎంపీసీసీహెచ్ యుగంధర్ 951మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. వీరిని అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

అడ్డతీగల గురుకుల కళాశాలలో..

అడ్డతీగల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): అడ్డతీగల గురుకుల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం 91.57 శాతం, ప్రథమ సంవత్సరం 59.77 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ అంజనేయులు తెలిపారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తగ్గిన ఉత్తీర్ణత శాతం

ఎటపాక, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గింది. ద్వితీయ సంవత్సరం 18మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 9మంది, ప్రథమ సంవత్సరంలో 12మంది పరీక్షలు రాయగా ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో మల్లాడి మహేంద్రవర్మ 789, పాయం భారతి 731మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. సప్లిమెంటరీ పరీక్ష రాసిన 13మంది విద్యార్థులకు 13మంది ఉత్తీర్ణులయ్యారు. ఎటపాక కేజీబీవీలో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 15మంది బాలికలకు 14మంది, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 25మందికి 23మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో నిరోషా 840, ప్రథమ సంవత్సరంలో వేద హాసినీ 414మార్కులు సాధించారు. ఎటపాక మండలం కృష్ణవరానికి చెందిన చిచ్చడి యుగంధర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మారేడుమిల్లి ఏపీఆర్ జేసీలో ఎంపీసీ గ్రూపులో 951మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు.

మంత్రి లోకేష్ దృష్టికి ముంపు మండలాల సమస్యలు

వీఆర్‌పురం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి) బాలల హక్కుల కమిషన్ మాజీ సభ్యుడు, వీఆర్‌పురం ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు కలసి ముంపు మండలాల సమస్యలను ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేష్‌ను వారు కలిసి వినతిపత్రం అందజేశారు. వీఆర్ పురం, కూనవరం మండలాల్లోని పోలవరం నిర్వాసితుల పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ సమస్యలు, ఏకో టూరిజంలో భాగంగా మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో గుట్టపై ఉన్న సుందర సీతారామ చంద్రస్వామి దేవాలయం, గండిపోచమ్మ దేవాలయాలను అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. ముంపు మండలాలను సందర్శించాలని కోరారు.


మంత్రి లోకేష్‌కు సమస్యలు వివరిస్తున్న గాంధీబాబు

ఏజెన్సీలో ఇష్టారాజ్యంగా మైనింగ్ క్వారీలు

మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి

రంపచోడవరం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): రంపచోడవరం నియోజకవర్గంలో అధికారుల అండదండలతో మైనింగ్ క్వారీలు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించాలంటే ఆ ప్రాంత గిరిజన సొసైటీ ద్వారానే నిర్వహించాలని, కానీ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రస్తుతం క్వారీలు అధికారుల అండదండలతో నిర్వహిస్తున్నారన్నారు. గతంలో ఐటీడీఏ సర్వసభ్య సమావేశంలో నాటి రాజ్యసభ సభ్యురాలు టి.రత్నబాయి ఇదే అంశంపై లేవనెత్తితే మైనింగ్ క్వారీలు నిలుపుదల చేశారని, దీంతో క్వారీ యజమానులు హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారని, ప్రస్తుతం అది అమలులో ఉందో, లేదో తెలియని పరిస్థితి ఉందన్నారు. గిరిజన ప్రాంతంలో 33క్వారీలు ఉన్నాయని, వాటిలో 14 క్వారీలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని మిగిలిన క్వారీలకు సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని ఇటీవల ఐటీడీఏ, రెవెన్యూ అధికారులు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో అధికారులు సలహాలు ఇస్తున్నారన్నారు. అనుమతులు లేని క్వారీ లను వెంటనే నిలుపుదల చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడి మైనింగ్ కార్యకలాపాలు జరుగుతుంటే చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అడ్డతీగలలో ఈదురుగాలులతో భారీవర్షం

అడ్డతీగల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): అడ్డతీగలలో శనివారం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అడ్డతీగల, గంగవరం, వై.రామవరం మండలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రంపచోడవరం నుంచి వచ్చే విద్యుత్ తీగలపై చెట్లు పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి ఎండతో ఇబ్బంది పడ్డ ప్రజలు వర్షంతో సేద తీరారు. ఈదురుగాలులకు మామిడి, జీడి మామిడి పంటలకు నష్టం వచ్చింది. అంత అంత మాత్రంగా మామిడి, జీడి మామిడి కాపు కాసింది. అకాల వర్షం నష్టం మిగిల్చిందని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.


అడ్డతీగలలో కురుస్తున్న వర్షం

ప్రభుత్వ కళాశాలకు 52 శాతం ఉత్తీర్ణత

జగ్గంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షా ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 52 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 279 మంది పరీక్షలు రాయగా 85 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం 142 మంది పరీక్షలకు హాజరవ్వగా 74 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో 30శాతం, ద్వితీయ సంవత్సరంలో 52 శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఎంఎల్‌టీ గ్రూపునకు చెదిన గంతకూరి రమ్య ప్రథమ సంవత్సరంలో 480 మార్కులు, జాగు ప్రభాకర్ ద్వితీయ సంవత్సరంలో 916/1000 మార్కులతో టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు.

అరుణాచలేశ్వరుడికి పౌర్ణమి పూజలు


రాచపల్లిలోని అరుణాచలేశ్వరుడికి అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రత్తిపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రాచపల్లి అడ్డురోడ్డు వద్ద అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామికి శనివారం పౌర్ణమి సందర్భంగా విశిష్ట పూజల నిర్వహించారు. పంచామృత అభిషేకాలతో పాటు రుద్రాభిషేకాలు నిర్వహించారు. అపీత కుచాంబ అమ్మవారికి సహస్ర కుంకుమార్చనలు నిర్వహించారు. స్వామి వారిని పల్లకిపై ఊరేగించారు. రమణ సేవాశ్రమ నిర్వాహకుడు రమానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహించి పూజల్లో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

తొండంగిలో ముగ్గుల పోటీలు


ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

తొండంగి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని తొండంగిలో శనివారం ముగుల పోటీలు నిర్వహించారు. అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు హాజరై వివిధరకాల ముగ్గులతో ప్రతిభ చాటారు. విజేతలకు అంబేడ్కర్ జయంతి రోజున బహుమతులు అందించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

రైతులకు మేలు జరగాలి

ఏలేశ్వరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు రైతులకు, పశువులకు మేలు జరిగే విధంగా ఉండాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని సి.రాయవరం, యర్రవరం గ్రామాల్లో పశువుల నీటి తొట్టెల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఎంపీడీవో సూర్యనారాయణ, టీడీపీ నాయకులు బస్వా ప్రసాద్, మైరాల కనకారావు, పలివెల వెంకటేశ్వరరావు, పలివెల శ్రీనివాస్, బొట్ట శ్రీను పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కాలేజీ టాపర్‌గా యామినీ ప్రియ

కిర్లంపూడి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తామరాడ హైస్కూల్ ప్లస్‌లో కాయల యామినీ ప్రియ 871 మార్కులతో మహిళా జూనియర్ కాలేజ్ టాపర్‌గా నిలిచింది. ఆమెను ప్రధానోపాధ్యాయులు కృష్ణ, పీజీటీలు, ఉపాధ్యాయులు అభినందించారు.

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రత్తిపాడు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ఎక్సైజ్ సిబ్బంది, మంగళగిరి స్టేట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా శనివారం ఏలేశ్వరం మండలం పరిమితడక గ్రామంలో సారా బట్టీలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 2 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో సీఐ పి.శివప్రసాద్, మంగళగిరి స్టేట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

ఇంటర్ ఫలితాల్లో ‘తిరుమల’ ప్రతిభ


ఉత్తమ ఫలితాలు సాధించిన తిరుమల విద్యార్థులు

తుని రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో పాయకరావుపేటలోని తిరుమల కాలేజ్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్టు తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఎంపీసీ విభాగంలో 465/470, 5 మంది విద్యార్థులు కె. అంకిత, ఒ.ద్రాక్షాయిని, కె. తేజశ్రీ, సీహెచ్ తేజశ్విని, ఎం.భార్గవి సాధించారనరి 464పైన 15 మంది, 460పైన 73 మంది, 450పైన 164 మంది సాధించారని, 100శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. బైపీసీ విభాగంలో 44435/ 440మార్కులు కె.నవ్యామృత, డీఎల్‌ఆర్ రెనీ సాధించారని, 433 పైన 4 మంది, 430 పైన 15 మంది, 400పైన 38 మంది సాధించి 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో చైర్మన్ నున్న తిరుమల రావు అభినందించారు. కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ వజియ్‌కుమార్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలలో తలనీలాలు సమర్పించిన ఎమ్మెల్యే


తిరుమలలో ఎమ్మెల్యే నెహ్రూ, తదితరులు

తిరుమల / జగ్గంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): టీటీడీ బోర్డు సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సామాన్య భక్తులతో కలిసి తలనీలాలు సమర్పించారు. శనివారం ఉదయం తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం -1కి వెళ్లిన ఆయన భక్తులతో పాటే తలనీలాలు సమర్పించారు. అనంతరం కల్యాణకట్టలో భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు.

శ్రీవారిని దర్శించుకుని సుంకవిల్లి రాజు


టీటీడీ బోర్డు మెంబర్‌తో సుంకవిల్లి రాజు

గండేపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలో మురారి గ్రామానికి చెందిన టీడీపీ గ్రామాధ్యక్షుడు సుంకవిల్లి రాజు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి శనివారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు.

ప్రధానోపాధ్యాయుడికి డాక్టరేట్ ప్రదానం

జగ్గంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న టీఎస్ రంగారావుకు డాక్టరేట్ లభించింది. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని సౌత్ ఆఫ్రికాకు చెందిన ఎపిక్రైజో ప్రొఫిటిక్ బైబిల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న వందన యూత్ వలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పులిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖపట్నంలో రంగారావుకు డాక్టరేట్ ప్రదానం చేశారు. విద్యార్థుల కోసం సొంత నిధులతో పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. రంగారావుకు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నామాల కృష్ణమోహన్, పలువురు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

సీతారాములకు వేడుకగా చక్రస్నానం

అన్నవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సీతారాముల కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీచక్రస్నానం కార్యక్రమం వేడుకగా జరిగింది. ఉదయం నవదంపతులైన సీతారాములను, పెండ్లి పెద్దలైన సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లను మేళతాళాలతో కొండదిగువన పంపాసరోవరం వద్దకు తోడ్కొనివచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం సుదర్శన చక్రం, త్రిశూలం, సీతారాములను ముమ్మారు స్నానమాచరింపజేశారు. అనంతరం వేదిక వద్దకు తీసుకుని వచ్చి పూజల అనంతరం చతుర్వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. సాయంత్రం నాకబలి, దండియాడింపు ఉల్లాసంగా జరిగింది. అర్చకులు సీతారాములను ఎత్తుకుని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఈవో వీర్ల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న పండితులు

సామర్లకోట బాపిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ నూతన కార్యవర్గం

ప్రత్తిపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులో సామర్లకోట బాపిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ సంఘాల నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం నిర్వహించారు. బ్రదర్ డేవిడ్‌రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సామర్లకోట ప్రాంతంలో 16 బాపిస్ట్ సంఘ కాపరులు, నాయకులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఈ సంఘ గౌరవాధ్యక్షుడిగా ఈఎస్ సువర్తరాజు, అధ్యక్షుడిగా డి.ఇజ్రాయిల్, ఉపాధ్యక్షుడిగా కె.జాన్‌డానియేల్, కార్యదర్శిగా ఎం.చంద్రపాల్, ఉప కార్యదర్శిగా డి.ఇస్సాం, కోశాధికారి ఆర్.గుర్రాజు, ఉప కోశాధికారిగా మేరీ జానకి ఎన్నికయ్యారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ ప్రగడాలకు నూతన కార్యవర్గంలో పాటు, క్రైస్తవులు సంతాపం తెలిపి నివాళులర్పించారు.

గంగాలమ్మ గావు సంబరానికి శ్రీకారం

ప్రత్తిపాడు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాచపల్లి గ్రామంలో గంగాలమ్మ తల్లి గావు సంబరానికి శనివారం మహిళలు పసుపు దంచి శ్రీకారం చుట్టారు. మేడిన గ్రామంలో ఒమ్మివారి కుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహించే గంగాలమ్మ గావు సంబరాల సాంప్రదాయ బద్ధంగా అమ్మవారి ఆలయం వద్ద పసుపు దంచే కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం పందిరి రాట ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఒమ్మి గంగరాజు యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

ఏలేశ్వరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఏలేశ్వరంలో విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో హనుమత్ విజయోత్సవం సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోని శ్రీకనకదుర్గమ్మ, భక్తాంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ చాలీసా, భగవత్‌గీత పఠనం, అంజనేయ స్వామి దండకం, సహస్ర నామార్చన జరిపారు. కార్యక్రమాల్లో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి కటకం కిరీటి, ఇందిర, హైమావతి, కామాక్షి, రమ్య, కళ్యాణి, సూర్యకుమారి, విశాలాక్షి పాల్గొన్నారు.


పవనగిరిపై గంగమ్మతల్లికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

పవనగిరిపై గంగమ్మ జాతర

అడ్డతీగల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): అడ్డతీగల పవనగిరిపై వేంచేసి ఉన్న గంగమ్మతల్లి జాతర ఘనంగా జరిగింది. అమ్మవార్ని అడ్డతీగల పురవీధుల్లో ఊరేగించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాదన నిర్వహించి నట్టు పవనగిరి వ్యవస్థాపక అధ్యక్షుడు తణుకు వెంకటరామయ్య తెలిపారు.

రామాలయంలో అన్న సమారాధన

వై.రామవరం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వై.రామవరంలో వాల్మీకి వీధిలో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా సభ్యులు నిర్వహించిన అన్నసమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.


వేదికపై ఆశీనులైన అలివేలుమంగ సమేత స్వామివారు

వైభవంగా వెంకటేశ్వరస్వామి కల్యాణం

ఎటపాక, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని నందిగామ గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై స్వామి వారిని ఆశీనులు గావించారు. అనంతరం శ్రీఅలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని మంత్రోచ్చారణల నడుమ అర్చకులు సుబ్రహ్మణ్యశర్మ ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని వీక్షించేందుకు విలీన మండలాలతో పాటు భద్రాచలం నుంచి భక్తులు తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా 22న శాంతి ర్యాలీ

జగ్గంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఈనెల 22న జరిగే శాంతి ర్యాలీ, సభను జయప్రదం చేయాలని ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. రం గవల్లి నగర్‌లో లెనిన్ జయంతి పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, పీడీఎస్‌యూ(వి) సంఘాల ఆధ్వర్యంలో ఆర్‌సీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ ఆవిష్కరించారు. ర్యాలీ, సభను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కార్మికులు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కడితి సతీష్, కె.రామలింగేశ్వరరావు, జాన్, డాన్ శ్రీను, సెబాస్టియన్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


క్రీడలను ప్రారంభిస్తున్న కౌన్సిలర్లు

ఏలేశ్వరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): యువత క్రీడల్లో రాణించాలని టీడీపీ పట్టణాధ్యక్షుడు మూది నారాయణస్వామి అన్నారు. స్థానిక కంబాలపాలెం కాలనీలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో భాగంగా జైభీమ్ యువ జన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి ప్రారంభించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోనాల వెంకటరమణ, ఎండగుండి నాగబాబు, బుగతా శ్రీను, వాగు రాజేష్, కుప్పల నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా ‘ఉపాధి’ పనులు


శృంగరాయునిపాలెంలో జరుగుతున్న ఉపాధి పనులు

కిర్లంపూడి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శృంగరాయునిపాలెం గ్రామంలో ఉపాధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. శనివారం ఎన్ఆర్‌జీఎస్ జేఈ కుమారి, టీఏ ఎం.సునీత పనులను పరిశీలించారు. రెండు వర్క్‌లకు గాను 155మంది కూలీలు కాలువ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈయనతోపాటు గొడే బాల, కరణం బూరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, తదితరులు ఉన్నారు.

ఉచిత మెడికల్ క్యాంపు


మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న దృశ్యం

శంఖవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా శంఖవరం ఎస్సీ కాలనీలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. జైభీమ్ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపులో కాకినాడ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు గ్రామస్థులకు గుండె వైద్యపరీక్షలు నిర్వహించగా, కత్తిపూడి పద్మావతి ఐకేర్ ఆసుపత్రి వైద్యులు కంటి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు, జైభీమ్ యువత పాల్గొన్నారు.

విద్యార్థులకు పోషకాహార కిట్లు


పేద విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న కార్యదర్శి కామరాజు

ప్రత్తిపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులోని బజార్ వీధి రామాలయం వద్ద శనివారం సదా మీ సేవలో స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ధర్మవరం పంచాయతీ కార్యదర్శి బవరాజు కామరాజు ఈ కిట్లను చిన్నారులకు అందజేశారు. కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు శ్రీనివాస రెడ్డి, సలాది కృష్ణ, పి.సత్యానందం, టి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

